

# వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 116 సోమవారం 24 - 08 - 2026 పేజీలు : 08 వెల : 4




## రాజకీయ కోణంలోనే నా అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ ఆరోపణ
- కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని వెల్లడి



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 23 :** రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని చెప్పారు. లండన్‌లో తాము చేపట్టిన పర్యటన అత్యంత విజయవంతమైందన్నారు. అక్కడ నిర్వహించిన అన్ని అధికారిక సమావేశాలు, షెడ్యూల్ చేసిన కార్యక్రమాలు పూర్తయ్యాయని రేవంత్‌రెడ్డి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన అంశంలో ఊహించని పరిణామం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం లండన్ పర్యటన ముగించుకొని, ముఖ్యమంత్రి అక్కడి నుంచి నేరుగా అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ ఆయన పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించింది. విదేశాంగ శాఖ నిర్ణయంతో పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకున్న ముఖ్యమంత్రి, అమెరికా వెళ్లకుండానే లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతున్నారు. ఈ మేరకు లండన్ నుంచే సీఎం రేవంత్ ఒక ప్రకటనను విడుదల చేశారు.గత మూడు రోజులుగా లండన్‌లో తమకు లభించిన అపూర్వ మద్దతుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని సీఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం ప్రవర్తిస్తోందని, ఒక - మిగతా 2 లో



## తెలంగాణలో ఆటోలు, క్యాబ్‌ల నిరవధిక బంద్

- 2 సంక్షేమ బోర్డు, ఆర్థిక సాయం హామీలు అమలు కాలేదని జేఏసీ ఆరోపణ
- మీటర్ ఛార్జీలు పెంచాలని, బైక్ ట్యాక్సీలను నిషేధించాలని డిమాండ్
- ఉచిత బస్సు పథకంతో జీవనోపాధి దెబ్బతిన్నదని డ్రైవర్ల ఆవేదన

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 23 :** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం (23వ తేదీ) అర్ధరాత్రి నుంచి ఆటోలు, క్యాబ్‌లు, స్కూల్ వ్యాన్‌ల సేవలు నిరవధికంగా నిలిచిపోనున్నాయి. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని - మిగతా 2 లో

## తెలంగాణలో విద్యార్థులకు ఏటా రూ.12,000



- జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు గడువు నేటితో ముగింపు
- ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున నాలుగేళ్ల పాటు ఆర్థిక సహాయం
- ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులు అర్హులు
- కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించరాదు
- రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 23 :** తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్' పథకం 2026-27 విద్యా - మిగతా 2 లో

## మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!



- కేంద్రం హామీలపై సీజేపీ కీలక భేటీల
- కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష
- ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదని ఆరోపణ

**వార్త వేకువ,ఢిల్లీ, ఆగస్టు 23 :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ, కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది.జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. - మిగతా 2 లో

## దేశంలో 8.7 కోట్ల మంది యువత ఖాళీ: నీతి ఆయోగ్

- వీరికి చదువు, ఉద్యోగం, శిక్షణ ఏదీ లేదన్న నివేదిక
- వీరిని 'నీట్' వర్గంగా పేర్కొన్న నీతి ఆయోగ్
- డిగ్రీ చదివినా 8 శాతం మందికే అర్హతకు తగ్గ ఉద్యోగాలు
- ఈ యువతలో 88 శాతం మంది ఇంటి పనుల్లోనే ఉన్నారని వెల్లడి



**వార్త వేకువ,ఢిల్లీ, ఆగస్టు 23 :** దేశంలో 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న సుమారు 8.7 కోట్ల మంది యువత ప్రస్తుతం చదువుకోవడం, ఉద్యోగం చేయడం లేదా ఏదైనా నైపుణ్య శిక్షణ తీసుకోవడం వంటివి ఏమీ చేయకుండా ఖాళీగా ఉన్నారని నీతి ఆయోగ్ తన తాజా - మిగతా 2 లో

## జాతీయ అంతరిక్ష దినోత్సవం

- యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందన్న మోదీ
- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారిందన్న పీఎం
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం
- 'వికసిత భారత్' లక్ష్యంతో ఈ ఏడాది అంతరిక్ష దినోత్సవ వేడుకలు




**వార్త వేకువ,ఢిల్లీ, ఆగస్టు 23 :** జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోందని, పెట్టుబడిదారులకు ఒక 'ఆయస్కాంతం'లా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందని ప్రశంసించారు.ఆదివారం ప్రధాని మోదీ తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నారు. "అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ - మిగతా 2 లో

## జపాన్‌లో మళ్లీ భూకంపం వణికిన రాజధాని టోక్యో




- జపాన్‌ను మరోసారి కుదిపేసిన భూకంపం
- టోక్యో సహా తూర్పు ప్రాంతాల్లో 5.9 తీవ్రతతో ప్రకంపనలు
- సునామీ హెచ్చరికలు లేవన్న అధికారులు
- నిలిచిపోయిన రైళ్ల రాకపోకలు
- నెల రోజుల క్రితమే కుమామోటోలో భారీ భూకంపం



## బంగాళాఖాతంలో అల్పపీడనం

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఉత్తరాంధ్రకు వర్ష సూచన, మత్స్యకారులకు హెచ్చరిక
- వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఉత్తరాంధ్రలో నేడు, రేపు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 23 :** వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో పలుచోట్ల - మిగతా 2 లో

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం



- వైసీపీ అధినేత జగన్
- కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు
- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 23 :** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు - మిగతా 2 లో

## కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి ధరలు

- రోజుల వ్యవధిలోనే రేటు డబుల్
- రోజురోజుకు పైపైకి వెళ్తున్న ఉల్లి ధరలు
- కిలో రూ. 25 నుంచి రూ. 50 పెరిగిన ధరలు
- అల్లం, వెల్లుల్లి ధరలు సైతం మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతున్న వైనం
- రోజురోజుకు పైపైకి వెళ్తున్న ఉల్లి ధరలు



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 23 :** ఉల్లి లేనిదే కూర కుదరదు కానీ, ఆ ఉల్లిని కొనాలంటే ఇప్పుడు కుటుంబ బడ్జెట్ కుదరడం లేదు. రోజువారీ వంటకాల్లో అత్యంత కీలకమైన ఉల్లిపాయ, అల్లం, వెల్లుల్లి ధరలు ఇప్పుడు మధ్యతరగతి గృహిణులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. విజయవాడ హోల్‌సేల్ మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక ధరలు చుక్కలనంటుతున్నాయి. అసలు మార్కెట్‌లో ఉల్లి ధరల పరిస్థితి ఏంటి కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులేంటి ఈ కథనంలో చూద్దాం.కూర ఏదైనా ఉల్లిపాయ పడాల్సిందే. కానీ ఇప్పుడు ఆ ఉల్లిపాయను ముట్టుకుంటేనే చేతులు కాలిపోతున్నాయి. మొన్నటి వరకు కిలో 25 రూపాయలు, నిన్నటి వరకు 30 - మిగతా 2 లో

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
సోమవారం 24 - 08 - 2026

# సంపాదకీయం

## పర్యావరణ చట్టానికి తూట్లు

చట్టాలలో ప్రజాప్రయోజన చట్టాలకు ఒక విశిష్ట స్థానం ఉంది. వాటికి ఒక సామాజిక కోణం ఉంటుంది. అలాగే ఆ చట్టాన్ని ఉదారంగా నిర్వచించాల్సి వస్తుంది. అయితే ఆ ఉదారత ఆ చట్టం ఎవరి కోసం అయితే నిర్దేశించిందో వారికి అనుకూలంగా ఉండాలి కానీ, ఆ చట్టాన్నే నిర్వీర్యం చేసేటట్టు ఉండకూడదు. సుప్రీంకోర్టు జూలై 29న వనశక్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పు ఒక ప్రజాప్రయోజనార్ధ చట్టాన్ని ఆ చట్టం ఉద్దేశాలకు, మౌలిక స్వభావానికి భిన్నంగా నిర్వచించింది. ఆ చట్టం పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986.పర్యావరణ పరిరక్షణ చట్టం కింద 1994లో పర్యావరణ ప్రభావ అంచనా ఉత్తర్వును విడుదల చేశారు. అందులోని షెడ్యూల్‌లో 'ఏ ప్రాజెక్టు కొత్తగా మొదలుపెట్టాలన్నా, ఉన్న ప్రాజెక్టును విస్తరించాలన్నా పర్యావరణ అనుమతి లేకుండా చేయడం కుదరదు' అని ఉంది. 2006లో తెచ్చిన కొత్త ఉత్తర్వులోనూ చాలా స్పష్టంగా-- ఏ ప్రాజెక్టు మొదలుపెట్టాలన్నా ముందస్తు పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఉంది. అంటే 1994లో అంతర్లీనంగా ఉన్నది, 2006 నాటికి ప్రస్ఫుటంగా ఉంది. అయితే ఈ చట్టాన్ని ఉల్లంఘించేవారిలో బలమైన పెట్టుబడిదారులు ఉన్నారు. వారు ఎటువంటి పర్యావరణ అనుమతి లేకుండా తమ ప్రాజెక్టులను నిర్మించడమేగాక, కొందరైతే నిర్మాణం పూర్తిచేసి ఆ పరిశ్రమలను నడిపేస్తున్నారు కూడా.అలా అనుమతి లేకుండా నిర్మాణాలు చేసిన వారికి ఊరటగా కేంద్ర పర్యావరణ శాఖ 1994 నుంచి సడలింపు ఇస్తూ వచ్చింది. ఆ సడలింపు ప్రకారం, 'నిర్మాణం మొదలుపెట్టేశాక, లేదా పూర్తి చేసేశాక కూడా పర్యావరణ అనుమతి తీసుకోవచ్చు!' దీనిని 'ఎక్స్‌పోస్ట్ ఫ్యాక్టో' అనుమతి అంటారు. అటువంటి సడలింపులు చట్ట విరుద్ధమనీ, అలా చేయడానికి ఏ మాత్రం కుదరదనీ 2004 నుంచి సుప్రీంకోర్టు పలుమార్లు చాలా స్పష్టంగా చెబుతూ వచ్చింది. అయినా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన మంత్రిత్వశాఖ 2017లో అటువంటి సడలింపు ఉత్తర్వును పర్యావరణ పరిరక్షణ చట్టం కింద మరొక్కసారి ఇచ్చింది. 2017 మార్చి 14 నాటికి అనుమతి లేకుండా నిర్మిస్తున్న లేదా నిర్మించినవారు తదుపరి ఆరు నెలల్లో అనుమతి తెచ్చుకోవటానికి అవకాశం కల్పించారు. ఈ ఆరు నెలలు కాస్తా 13 నెలలు అయ్యింది. అనుమతి లేకుండా ఇలా నిర్మించిన పరిశ్రమల్లో పర్యావరణ విధ్వంసకరమైనవి ఉంటాయి, ఈ పాటికే అవి చాలా నష్టం చేసి ఉంటాయి అనే సందేహం ఈ ఉత్తర్వు ఇచ్చినవారికి కలిగినట్టు మనకు అనిపించదు. అంతేగాక 'ఈ ఉత్తర్వును పర్యావరణ పరిరక్షణ కోసం ఇస్తున్నాం' అని రాసుకొచ్చారు! ఇది కేవలం ఈ ఒక్కసారికి మాత్రమే అని కూడా చెప్పారు. ప్రతిసారి ఈ ఒక్కసారికే అని చెప్పటం ఈ పాటికి పరిపాటి అయ్యింది.మళ్లీ 2021లో ఒక ఆఫీస్ మెమోరాండం ఇచ్చారు. దాని ప్రకారం... అనుమతి లేకుండా మొదలుపెట్టినవారు ఏ భయం లేకుండా ఇప్పుడు అనుమతులు తీసుకోవచ్చు అని. ఇది చట్టం కింద ఇచ్చిన ఉత్తర్వు కాదు. అలాగే 2017 నాటి ఉత్తర్వులో లాగా ఇది ఒకసారికి మాత్రమే అని కూడా లేదు. అంటే, ఒక రకంగా పర్యావరణ అనుమతుల ప్రక్రియకే చమరగీతం పాడిన మెమోరాండం ఇది.ఈ రెండిటినీ ముందుగా మద్రాస్ హైకోర్టు, జాతీయ హరిత ట్రైబ్యునళ్లలో ఛాలెంజ్ చేశారు. హైకోర్టు, ట్రైబ్యునల్ దాటుకుని ఈ వన శక్తి కేసు సుప్రీంకోర్టు వరకూ వచ్చింది. మే 14, 2025న సుప్రీంకోర్టు ధర్మాసనం దీని గురించి ఒక అద్భుతమైన తీర్పు ఇచ్చింది-- ఇటువంటి ఉత్తర్వులు, మెమోరాండంలు ఇవ్వడమంటే పక్కదారిలో పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని నీరుగార్చడమే అని, చట్టం ఉద్దేశం పరిరక్షణ అయితే విధ్వంసకర ప్రాజెక్టులకు పరిరక్షణ చట్టం కింద సడలింపు ఇవ్వడం ఎలా కుదురుతుందని తెలిపింది. అంతేగాక, సుప్రీంకోర్టు ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు 'ఇటువంటి సడలింపులు కుదరవు' అని చెప్పిన విషయాన్ని ఉటంకిస్తూ పర్యావరణ, న్యాయ సిద్ధాంత మేళవింపుగా తీర్పు ఇచ్చింది. 2017 నాటి ఉత్తర్వుని, 2021 నాటి మెమోరాండంను కొట్టివేసింది. భవిష్యత్తులో ఇటువంటి ఉత్తర్వులు లేదా మెమోరాండంలు ఇవ్వడానికి వీలులేదని కూడా చాలా స్పష్టంగా తెలియజేసింది.ఈ తీర్పు మీద రియల్ ఎస్టేట్ లాబీ సంస్థ క్రెడాయ్ సమీక్ష కోరింది. ఇక్కడ గమనించాల్సింది ఈ కేసులో ప్రధాన పార్టీ అయిన కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పును ఒప్పకుంది. వారు కోరని సమీక్ష క్రెడాయ్ కోరింది. సమీక్ష తీర్పును ముగ్గురు సభ్యుల ధర్మాసనం వెలువరించింది. ఇద్దరు న్యాయమూర్తులు ఈ కేసును మళ్లీ వినాలి అని తీర్మానించగా.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**మొదటిపేజీ తరువాయి -** మోస్తరు నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. సముద్రం అలజడిగా ఉండి, కెరటాలు ఎగసిపడే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.ఐఎండీ నివేదిక ప్రకారం, ఆగస్టు 23, ఆదివారం ఉదయం నాటికి ఈ అల్పపీడనం వాయువ్య బంగాళాఖాతంలోనే స్థిరంగా కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. రుతుపవన ద్రోణి కూడా ఈ అల్పపీడన ప్రాంతం మీదుగా కొనసాగుతుండటంతో దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## దేశంలో 8.7 కోట్ల మంది యువత ఖాళీ: నీతి ఆయోగ్

**మొదటిపేజీ తరువాయి -** నివేదికలో వెల్లడించింది. ఇటువంటి యువతను 'నీట్' కేటగిరీ కింద వర్గీకరించింది. 'రీఇమైజినింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ ఏ2047' పేరిట విడుదల చేసిన ఈ నివేదిక, దేశంలోని యువత ఉపాధి, నైపుణ్యాల పరిస్థితిపై కీలక విషయాలను బయటపెట్టింది.2021 నాటి నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. దీని ప్రకారం, 'నీట్' వర్గంలోని యువతలో దాదాపు 88 శాతం మంది గృహ సంబంధిత పనుల్లో నిమగ్నమై ఉన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారిలో కేవలం 8.25 శాతం మంది మాత్రమే తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని నివేదిక పేర్కొంది. ప్రాక్టికల్ అనుభవం, పరిశ్రమల అవసరాలకు తగ్గ శిక్షణ కొరవడటమే ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా గుర్తించింది.ఈ సమస్యను అధిగమించేందుకు నీతి ఆయోగ్ పలు కీలక సూచనలు చేసింది. దేశంలోని వర్క్‌ఫోర్స్‌ను పాఠశాల విద్యార్థులు, ఉన్నత విద్య, ఫార్మల్, ఇన్‌ఫార్మల్ వర్కర్లు, 'నీట్' యువత, మహిళలు అనే ఐదు విభాగాలుగా విభజించింది. ముఖ్యంగా 'నీట్' యువత, మహిళలకు సరసమైన లేదా రాయితీలతో కూడిన నైపుణ్య శిక్షణ, ఆర్థిక సహాయం అందించాలని సిఫారసు చేసింది. స్థానిక అవసరాలు, స్వయం ఉపాధి, అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు రూపొందించాలని సూచించింది. 2014-15 నుంచి ఇప్పటివరకు దేశంలో 7.67 కోట్ల మందికి పైగా యువతకు నైపుణ్య శిక్షణ అందించినట్లు పేర్కొన్న నివేదిక, రాష్ట్రాలు తమ ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక స్కిల్లింగ్ ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేసింది.

## జపాన్‌లో మళ్లీ భూకంపం.. వణికిన రాజధాని టోక్యో

**మొదటిపేజీ తరువాయి -** జపాన్‌లో వరుస భూకంపాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే మరోసారి అక్కడ భూమి కంపించింది. ఈరోజు తెల్లవారుజామున తూర్పు జపాన్‌లో సంభవించిన ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రతతో నమోదైంది. రాజధాని టోక్యోలోనూ దీని ప్రభావం స్పష్టంగా కనిపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అయితే, అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.దక్షిణ ఇబరాకి ప్రిఫెక్చర్ కేంద్రంగా, భూమికి సుమారు 70 నుంచి 78 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) వెల్లడించింది. దీని తీవ్రతను జేఎంఏ 5.9గా నమోదు చేయగా, యూఎస్ జియోలాజికల్ సర్వే, జర్మన్ జీఎఫ్‌జడ్ సంస్థలు 5.8గా పేర్కొన్నాయి. భూకంప ప్రకంపనల ధాటికి భవనాలు బలంగా ఊగిపోయాయి. ఈ ఘటనలో ఇబరాకి, చిబా, సైతామా ప్రిఫెక్చర్‌లలో పలువురు గాయపడినట్లు తెలిసింది.భూకంపం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. టోక్యో-నరిటా విమానాశ్రయం మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఈశాన్య ప్రాంతాలకు వెళ్లే కొన్ని లోకల్ రైళ్ల రాకపోకల్లో జాప్యం జరిగింది. ఈ ఘటనపై ప్రధాని సనాయ్ తకైచి తక్షణమే స్పందించారు. నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు.గత నెలలో క్యూషులోని కుమామోటోలో 7.1 తీవ్రతతో సంభవించిన శక్తివంతమైన భూకంపం పెను విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో 38 మంది మరణించగా, 360 మందికి పైగా గాయపడ్డారు. అలాగే వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి.

## రాజకీయ కోణంలోనే నా అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను ఇలా అడ్డుకోవడం దారుణమంటూ తనకు మద్దతుగా నిలిచారన్నారు. తనకు కొండంత అండగా నిలిచిన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా, ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తనకు, తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బోస్టన్ పర్యటన రద్దు కావడంతో కొన్ని గంటల్లోనే లండన్ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భాగ్యనగరానికి చేరుకున్న వెంటనే విదేశాంగ శాఖ నిర్ణయం, దానికి వెనుక ఉన్న రాజకీయం, పర్యటన వివరాలకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి సమాచారం వెల్లడిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు.

## కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి ధరలు



**మొదటిపేజీ తరువాయి -** రూపాయలు,ఏకంగా 46 రూపాయలు. ఇలా ఉల్లి ధరలు రోజురోజుకూ పైపైకి వెళ్తున్నాయి. కేవలం ఉల్లి మాత్రమే కాదు అల్లం, వెల్లుల్లి కూడా పోటీపడి మరీ సామాన్యుడిపై దాడి చేస్తున్నాయి. ఎల్‌నినో దెబ్బ, కరువు, అస్తవ్యస్తమైన వర్షాలు పంటలను దారుణంగా దెబ్బతీశాయి. సరుకు కొందామంటే దొరకదు. తెచ్చిన సరుకు నిల్వ ఉంచితే కుళ్లిపోతుంది. రేటు పెంచితే కొనేవారు లేక వ్యాపారం మూలన పడుతోంది. అటు కొనేవాడికి భారం ఇటు అమ్మేవాడికి నష్టంతో ఉల్లి కన్నీళ్లు తెప్పిస్తోంది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణతో పాటు మన కర్నూలు, అనంతపురం నుంచి సరుకు వస్తున్నా రేట్లు మాత్రం చుక్కల్లోనే ఉంటున్నాయి. ప్రకృతి పగబట్టిందో, రవాణా చార్జీలు మండిపోతున్నాయో కానీ నాణ్యమైన ఉల్లి మార్కెట్‌కు రావడం గగనమైపోయింది. ధర పెరిగినా కొనుగోళ్లు దారుణంగా తగ్గుతున్నాయని అమ్మేవారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉల్లి నిల్వ, నాణ్యత, సరఫరా, నిమిషానికో మారే ధరల మధ్య వ్యాపారాన్ని ఎలా కొనసాగించాలో తెలియక సతమతమవుతున్నామని వ్యాపారులు వాపోతున్నారు."చాలా ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నాం. ఉల్లి ధరలు ఎప్పుడూ మారుతూ ఉంటాయి. కానీ ఈసారి మాత్రం ధరలు బాగా పెరిగాయి. దీంతో వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్నాళ్లు రెండు కేజీలు రూ.50లకే కొనుగోలు చేసి, ఇప్పుడు కేజీ రూ.50 అనేసరికి వెనకడుగు వేస్తున్నారు. దీంతో అర, పావు కేజీలను కొనుగోలు చేస్తున్నారు. రైతు బజార్లలో పోల్చితే బయట ఉల్లి ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఇది వరకు రోజుకు ఎనిమిది బస్తాలు అమ్మేవాళ్లం, ఇప్పుడు రెండు బస్తాలు కూడా అమ్ముడుపోవటం లేదు.కిలో కొనాల్సిన చోట ఇప్పుడు పావుకిలోతో సరిపెట్టుకోవాల్సిన దుస్థితి. నిన్నటివరకు గుప్పెడు వేసిన ఉల్లిపాయలను ఇప్పుడు కూరల్లో లెక్కబెట్టి వేయాల్సిన పరిస్థితి వచ్చింది. రోజువారీ కిచెన్ బడ్జెట్ అడ్డంగా తలకిందులై నెలనెలా వచ్చే సంపాదనంతా కూరగాయలకే సరిపోతోందని సామాన్య, మధ్యతరగతి జనం ఆవేదన చెందుతున్నారు. ఉల్లి ధర పెరగడంతో అటు కొనే సామాన్యులకు ఇటు అమ్మే వ్యాపారులకు కష్టాలు తప్పడం లేదు. మార్కెట్‌లో ఊహించని విధంగా మారుతున్న ధరలు ఇప్పుడు ప్రతి ఒక్కరి వంటింటి బడ్జెట్‌నూ కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం

**మొదటిపేజీ తరువాయి -** చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. 'మనబడి నాడు-నేడు' కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం



**మొదటిపేజీ తరువాయి -** తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.దేశ యువతను కొనియాడుతూ "ఈ రోజు మన జెన్-జీ ఇంజనీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు, మన యువత గతంలో ఊహించని రంగాలలో పనిచేస్తోంది" అని అన్నారు. ఇస్రో విజయాలు ఎంతోమంది పిల్లలకు శాస్త్రవేత్తలు కావాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయని చెప్పారు.2023లో ఇదే రోజున చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది "వికసిత భారత్ దిశగా: ఆవిష్కరణ, సహకారం, ప్రపంచ అంతరిక్ష నాయకత్వం" అనే థీమ్‌తో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ, దేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆవిష్కరణలు, భాగస్వామ్యాలు ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

**మొదటిపేజీ తరువాయి -** వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామని, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలను పరిశీలిస్తామని, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది.ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్లు సీజేపీ తెలిపింది. తమ ప్రకారం, సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందని, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని తెలిపింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది. సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్లు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్లు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది.సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్? యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెబుతోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది.ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు సుప్రీకంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్ఛ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

## తెలంగాణలో విద్యార్థులకు ఏటా రూ.12,000



**మొదటిపేజీ తరువాయి -** సంవత్సరానికి దరఖాస్తుల గడువు సమీపిస్తోంది. అర్హులైన విద్యార్థులు ఆగస్టు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులు 8వ తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ.12,000 ఆర్థిక సహాయం అందుతుంది. ఈ సహాయం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, అంటే మొత్తం నాలుగేళ్ల పాటు కొనసాగుతుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించని విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. విద్యార్థులు 7వ తరగతిలో కనీసం 55% మార్కులు సాధించి ఉండాలి (ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 5% మినహాయింపు ఉంటుంది).రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఈ పరీక్షలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (మ్యాట్), స్కాలాస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉంటాయి. అయితే, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కారు. స్కాలర్‌షిప్ కొనసాగాలంటే, విద్యార్థులు ప్రభుత్వ లేదా ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లోనే చదువును కొనసాగించాల్సి ఉంటుంది.దరఖాస్తుకు రేపే చివరి తేదీ కావడంతో, అర్హులైన విద్యార్థులు వెంటనే స్పందించాలని అధికారులు కోరుతున్నారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు విధానం కోసం అధికారిక వెబ్‌సైట్ bse.telangana.gov.in ను సందర్శించవచ్చు.

## తెలంగాణలో ఆటోలు, క్యాబ్‌ల నిరవధిక బంద్



**మొదటిపేజీ తరువాయి -** ఆరోపిస్తూ ఆటో, యాప్ ఆధారిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఈ బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రోజువారీ ప్రయాణాలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని జేఏసీ నాయకులు ఆరోపించారు. ప్రధానంగా ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఏడాదికి రూ.12,000 ఆర్థిక సాయం (ఎరియర్స్ సహా) అందిస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాలేదని వారు గుర్తుచేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని కొనసాగించాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు అనుగుణంగా మీటర్ ఛార్జీలను సవరించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా నడుస్తున్న బైక్ ట్యాక్సీ సేవలను తక్షణమే నిషేధించి, ప్రభుత్వమే సొంతంగా ఒక యాప్‌ను తీసుకురావాలని కోరారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల తమ జీవనోపాధి పూర్తిగా దెబ్బతిన్నదని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గత మూడేళ్లలో సుమారు 200 మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారని జేఏసీ సభ్యులు తెలిపారు. డ్రైవర్ల ఆత్మహత్యలు పెరిగితే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జేఏసీ నాయకుడు అర్లా సత్తిరెడ్డి హెచ్చరించారు. భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ (బీపీటీఎంఎం) కూడా ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7.5 లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ బంద్ కారణంగా సామాన్య ప్రయాణికులు, ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలవకపోతే సమ్మెను ఉద్ధృతం చేసి, అసెంబ్లీ, ప్రజా భవన్‌ను ముట్టడిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.

## విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం.. కీలక ప్రతిపాదనలు చేసిన భారత్

- **విశాఖపట్నంలో ముగిసిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం**
- **క్రీడల్లో పరస్పర సహకారానికి సభ్య దేశాల ఉమ్మడి ప్రకటన**
- **క్రీడా ఉత్పత్తుల తయారీ, సంప్రదాయ క్రీడలపై భారత్ కీలక ప్రతిపాదనలు**
- **'మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా' నినాదంతో ముందుకు వెళ్లాలన్న కేంద్ర మంత్రి**
- **భేటీకి ముందు విశాఖలో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్**




ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా జరిగిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం-2026 విజయవంతంగా ముగిసింది. క్రీడారంగంలో సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటన'కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చర్చలు, పరస్పర గౌరవం, సమ్మిళితత్వంతో ముందుకు సాగాలని దేశాలు పునరుద్ఘాటించాయి.భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల క్రీడా మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధి, భవిష్యత్ సహకారంపై కీలక ప్రాధాన్యతలను చర్చించారు. సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేవలం ప్రకటనలకే పరిమితం కాని బలమైన బ్రిక్స్ క్రీడా భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. "అథ్లెట్లు, కోచ్‌ల మార్పిడి, ఉమ్మడి పోటీలు, క్రీడా విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో వాస్తవ వేదికలను సృష్టించాలి" అని ఆయన అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ తన క్రీడా వ్యవస్థను సమూలంగా మారుస్తోందని, క్షేత్ర స్థాయి నుంచి పతకాల వేదిక వరకు అవకాశాలను సృష్టిస్తోందని మాండవీయ వివరించారు. క్రీడా వస్తువుల తయారీని బలోపేతం చేయడానికి భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా, గ్రో విత్ ఇండియా" నినాదంతో ప్రపంచ తయారీదారులు, టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులను భారత్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో భారత్ మూడు కీలక కార్యక్రమాలను ప్రతిపాదించగా, వాటికి సభ్య దేశాల నుంచి విస్తృత మద్దతు లభించింది.

1. వర్కింగ్ గ్రూప్: క్రీడా విజ్ఞానం, అథ్లెట్ల ప్రదర్శన, పాలన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణలలో సహకారాన్ని పెంచేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నారు.
2. క్రీడా వస్తువుల తయారీ సదస్సు: క్రీడా వస్తువుల తయారీ, టెక్నాలజీ, వాణిజ్యం వంటి అంశాలపై 2026 నవంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తొలి సదస్సు నిర్వహించాలని ప్రతిపాదించారు.
3. సాంప్రదాయ క్రీడల ప్రదర్శన: బ్రిక్స్ దేశాల సాంప్రదాయ, దేశీయ క్రీడలను ప్రదర్శించేందుకు అక్టోబర్ 12, 13 తేదీల్లో అహ్మదాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం జరపాలని నిర్ణయించారు.

అంతకుముందు, మంత్రులు, ప్రతినిధులు విశాఖలో జరిగిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల బ్రిక్స్ దేశాల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబించింది. భారత్ అధ్యక్షతన క్రీడారంగంలో సాధించిన పురోగతిని సభ్య దేశాలు స్వాగతించాయి.


# అందుబాటులోకి వచ్చిన 'నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం'

**వైద్య ఖర్చు రూ. 3 లక్షలకు పెంపు**

**అంతకు మించితే క్లెయిమ్ కోసం రూ. 10 లక్షల వరకు సబ్ కమిటీ ఆమోదం**

**ఆ పరిమితి కూడా దాటితే ట్రస్టు బోర్డు ఆమోదం అవసరం**

**గతంలోని బకాయిలు ఇటీవలే విడుదల**




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద ఇప్పటివరకు వైద్య ఖర్చు పరిమితి ఒక్కసారికి రూ. 2 లక్షలు ఉండగా దాన్ని సర్కారు రూ. 3 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఎన్ఈహెచ్ఎస్ పేరిట నూతన పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. రూ. 3 లక్షల కంటే ఎక్కువ ఖర్చులు అయితే క్లెయిమ్ కోసం రూ. 10 లక్షల వరకు సబ్ కమిటీ దాన్ని కూడా దాటితే ట్రస్ట్ బోర్డు ఆమోదించాల్సి ఉంది. దీనికి సంబంధించి నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం మార్గదర్శకాలతో సీఎస్ సంజయ్ జాజు జీవో జారీ చేశారు. ఖర్చు ఎంతైనా వైద్య సేవలను తిరస్కరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. ఈ మార్గదర్శకాలు పథకం ప్రారంభమైన జులై 17వ తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లేనని పేర్కొన్నారు. సచివాలయంలో ఆసుపత్రుల ప్రతినిధులు, ట్రస్టు సభ్యుల సమన్వయ సమావేశంలో మార్గదర్శకాల జీవోను అందజేశారు.కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సీజీహెచ్ఎస్ ప్యాకేజీ ధరలనే రాష్ట్ర పథకానికి వర్తింపజేశారు. తెలంగాణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్, ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల ప్రతినిధులతో సమన్వయ సమావేశం సచివాలయంలో నిర్వహించారు. ఇందులో ఉద్యోగుల ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ట్రస్టు బోర్డు సభ్యులు అపోలో, కాంటినెంటల్, యశోద, కిమ్స్ వంటి ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈహెచ్ఎస్ సభ్యులకు ఎటువంటి అంతరాయం లేకుండా వైద్యసేవలను కొనసాగించేందుకు ఆసుపత్రుల ప్రతినిధులు ఏకగ్రీవంగా అంగీకరించారు. గతంలో ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు ఇటీవల విడుదల చేసింది.కొత్త పథకంలో మార్గదర్శకాలకు సంబంధించి వైద్య ఖర్చు రూ. 3 లక్షల లోపు ఉంటే ఉద్యోగులు తమకు ఇచ్చిన ఈహెచ్ఎస్ కార్డుతో చికిత్స పొందవచ్చు. సంవత్సరంలో ఎన్నిసార్లు అయినా చికిత్స తీసుకోవచ్చు. రూ. 3 లక్షలు దాటితే ట్రస్టు సీఈవోతో పాటు రొటేషన్ పద్ధతిలో నెలకు మూడు సంఘాల నుంచి ప్రతినిధులతో కూడిన సబ్ కమిటీ ఉంటుంది. ఆ కమిటీ ఆమోదం తెలుపుతుంది. ఇక రూ. 10 లక్షలు దాటితే ట్రస్టు బోర్డు అత్యవసర సమావేశంలో చర్చించి అనుమతి ఇస్తారు. అత్యవసర సమయాల్లో వెల్‌నెస్ సెంటర్ల సిఫారసు లేకుండానే నేరుగా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చేరొచ్చు. ఆ విషయాన్ని 48 గంటల్లోగా ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్టు ఈహెచ్‌సీటీకి తెలపాల్సి ఉంటుంది. కొత్త కార్డులు వచ్చే వరకు ప్రస్తుత ఎంప్లాయి పెన్షనర్ ఐడీ నంబర్ ఆధారంగా చికిత్స అందించాలి. కార్డు లేదనే కారణంతో చికిత్స నిరాకరించరాదు.వెల్‌నెస్ కేంద్రాల ద్వారా నగదు రహిత ఓపీ, ప్రాథమిక పరీక్షలు, మందులు అందిస్తారు. సాధారణ వ్యాధులు, కంటి, దంత, ఈఎన్‌టీ, పిల్లల వ్యాధులు, ఫిజియోథెరపీ, మధుమేహం, బీపీ, క్యాన్సర్, గుండె, కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కన్సల్టేషన్, మందులు, పరీక్షలు ఉచితంగా అక్కడ లభిస్తాయి. ఆసుపత్రులు అదనపు ఛార్జీలు వసూలు చేయరాదు. ఉద్యోగి వేతన గ్రేడ్‌ను బట్టి ఏబీసీ స్లాబ్‌లుగా విభజించి గదులు కేటాయిస్తారు. రాష్ట్రం వెలుపల చికిత్స కోసం ట్రస్టు నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపు ఉంటుంది. ప్రస్తుతమున్న 12 వెల్‌నెస్ కేంద్రాలతో పాటు కొత్తగా 25 కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో సేవలు అందేలా వాటిని జిల్లా, ఏరియా, టీచింగ్ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేస్తారు.కార్డులు, నగదు రహిత చికిత్సకు అర్హత, చికిత్స నిరాకరణ, అదనపు వసూళ్లు, సేవల నాణ్యత గదుల కేటాయింపు, వైద్య పరీక్షలు మొదలైన సమస్యలపై రాష్ట్ర, జిల్లా, ఆసుపత్రి స్థాయిలో గ్రీవెన్స్ రెడ్రెస్సల్ మెకానిజం ఏర్పాటు చేస్తారు. వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరిస్తారు. చికిత్స నిరాకరణ, అదనపు వసూళ్లు రోగుల భద్రత తదితర అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరిస్తారు.

# టాక్సిక్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రమాదం

**ఫ్లడ్ లైట్ పడటంతో యువకులకు గాయాలు**

**మల్లారెడ్డి యూనివర్సిటీలో టాక్సిక్ ప్రీరిలీజ్ ఈవెంట్**

**టాక్సిక్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు భారీగా హాజరైన విద్యార్థులు**

**ఫ్లడ్ లైట్ స్తంభం మీదపడటంతో ఇద్దరు యువకులకు గాయాలు**



పాన్ ఇండియా స్టార్ యశ్ నటించిన టాక్సిక్ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించగా అధిక సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ ఫ్లడ్ లైట్ స్తంభం మీద పడి ఇద్దరు యువకులు గాయాల పాలయ్యారు.విద్యార్థులు అధికంగా రావడం, ఇద్దరికి గాయాలవడంతో కాసేపు గందరగోళం నెలకొంది. ప్రేక్షకులు ఆందోళనకు గురవడంతో పోలీసులు, నిర్వాహకులు వారికి సర్దిచెప్పాల్సి వచ్చింది. ఓ దశలో ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడా విద్యార్థులను సముదాయించారు. మరోవైపు గాయపడ్డ ఇద్దరు విద్యార్థులను పోలీసులు వేగంగా సమీప ఆసుపత్రికి తరలించారు. వారు క్షేమంగా ఉన్నారని, ఎటువంటి ఆందోళన వద్దని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఈ చిన్న ప్రమాదం మినహా ప్రీఈవెంట్ సందడిగా సాగింది. "ఓ కొత్త ఒరవడిని సృష్టించేలా టాక్సిక్ సినిమా అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఉంటుంది" అని హీరో యశ్ అన్నారు. అయితే సినిమాని ఎక్కువ సీరియస్‌గా తీసుకోవద్దని, యువతకి తాను చెప్పేదొక్కటేనని తెలిపారు."తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. 'కేజీఎఫ్'పై మీరెంత ప్రేమ చూపించారంటే.. భారతీయ చిత్ర పరిశ్రమలో ఒకొక్కరికి గొప్ప నమ్మకాన్నిచ్చారు. ఎవరైనా సరే నిజాయతీగా, ప్యాషన్‌తో కష్టపడి పనిచేస్తే ప్రేక్షకులు వాళ్లకెప్పుడూ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. నాలాంటి ఓ సామాన్య వ్యక్తి కూడా కలలు కనొచ్చని ధీమా ఇచ్చారు. ఇక్కడ సరిహద్దుల్లేవు.. భాషా భేదాల్లేవు. వాటన్నింటినీ మించి మానవత్వం, ప్రేమ, నిజాయతీ ఉన్నాయని చూపించారు. ఇప్పుడు మనదంతా ఒక్కటే సినిమా.. ఇండియన్ సినిమా. త్వరలో మేమంతా ప్రపంచ పటంలో భారతీయ సినిమాని సగర్వంగా నిలబెడతానన్న యశ్.పాన్ ఇండియా సినిమాగా వస్తున్న టాక్సిక్ మూవీని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మించాయి. కియారా అద్వాణీ కథానాయిక. నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి మల్లారెడ్డి యూనివర్సిటీ క్యాంపస్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు.

# అమరావతి టు ఖరగ్‌పూర్ రయ్ రయ్

**హైస్పీడ్ రోడ్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

**ఏపీ ప్రభుత్వం సూచించిన ఎలైన్‌మెంట్‌కు ఆమోదం**

**నాలుగు రాష్ట్రాల్లో కలిపి ఈ కారిడార్ మొత్తం దూరం 1,107 కిలో మీటర్లు**

**ఏపీలో 457 కి.మీ. రహదారి ప్రతిపాదనకు ప్రభుత్వం సమ్మతి**



ఉత్తరాంధ్ర నుంచి అమరావతి వరకు ప్రయాణానికి కొత్త దారి సిద్ధమవుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌ను అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానించే నాలుగు వరుసల హైస్పీడ్ కారిడార్‌కు ఏపీ పరిధిలోని 457 కి.మీ. ఎలైన్‌మెంట్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.32 వేల కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే ఈ జాతీయ రహదారి గిరిజన ప్రాంతాలు, గోదావరి జిల్లాలు, అమరావతిని వేగవంతమైన రహదారి మార్గంతో కలపనుంది.పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు వరకు కొత్తగా నిర్మించనున్న నాలుగు వరుసల హైస్పీడ్ రహదారి కారిడార్‌కు ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఎలైన్‌మెంట్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 457 కి.మీ. మార్గాన్ని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్)లోని ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ (ఏఏసీ) ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా మొత్తం 1,107 కి.మీ. మేర ఈ కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నారు.రాష్ట్రంలో కురుపాం, పార్వతీపురం, సాలూరు, మక్కువ, అరకు, పాడేరు, చింతపల్లి, గోకవరం, కన్నాపురం, జంగారెడ్డిగూడెం, లక్కవరం, దేవరపల్లి, కామవరపుకోట, ద్వారకా తిరుమల, నూజివీడు ప్రాంతాలను అనుసంధానిస్తూ ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో ఈ హైస్పీడ్ కారిడార్ కలవనుంది.ఈ రహదారి పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాల మీదుగా వెళ్తుంది. దీంతో ఆయా జిల్లాల్లో భూసేకరణ ప్రక్రియ ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సంయుక్త కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ వంటి అధికారుల్లో ఎవరినైనా భూసేకరణ అధికారి (కాలా)గా నియమించనున్నారు. మన్యం, తూర్పుగోదావరి జిల్లాలకు అధికారులను ఎంపిక చేసి గెజిట్ జారీ కోసం మోర్త్ ఉన్నతాధికారులకు వివరాలు పంపించారు. మిగతా జిల్లాల అధికారుల పేర్లను ఈ వారంలో పంపనున్నారు.

రూ.32 వేల కోట్లతో ఏపీ వాటా:

నాలుగు రాష్ట్రాల్లో కలిపి ఈ కారిడార్ 1,107 కిలో మీటర్లు ఉంటుంది.

90 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేస్తారు.

గంటకు 100 నుంచి 120 కి.మీ. వేగంతో వాహనాలు వెళ్లేలా డిజైన్ ఉంటుంది.

10,630 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంటుంది. 2,371 హెక్టార్ల అటవీ భూమి అవసరం అవుతుంది.

భూసేకరణ, పునరావాసానికి కలిపి రూ.8,982 కోట్ల వ్యయం అవుతుంది.

సివిల్ పనుల విలువ రూ.55,772 కోట్లు ఉండనుంది.

ఈ కారిడార్‌కు ఇతర అనుమతులు, తదితరాలకు అయ్యే ఖర్చుతో కలిపితే మొత్తం రూ.75,629 కోట్లు ప్రాజెక్ట్ వ్యయమవుతుంది.

ఏపీలోని 457 కిలో మీటర్లకు రూ.32 వేల కోట్లు అవుతుందని అంచనా.

మార్చి నాటికి మంజూరే లక్ష్యం: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేయడం పై కేంద్రం దృష్టి పెట్టింది. పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో కూడా ఎలైన్‌మెంట్‌పై స్పష్టత వచ్చిన తర్వాత డీపీఆర్‌ను ఖరారు చేయనున్నారు. వచ్చే మార్చి నాటికి ప్రాజెక్ట్‌ను మంజూరు చేయాలని భావిస్తున్నారు.

# భార్య కనిపించడం లేదని పోలీస్‌స్టేషన్‌కు భర్త

**విచారణలో బయటపడ్డ భయంకరమైన నిజం**

**ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపి గోదావరిలో పడేసిన భర్త**

**కన్నతల్లిని కోల్పోయిన పిల్లలు**

**కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మృతురాలి తల్లిదండ్రులు**



వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. వారి దాంపత్య జీవనానికి గుర్తుగా ఒక పాప, బాబుకు జన్మనిచ్చారు. ఇదంతా ఆరేళ్ల క్రితం కథ. ఇటీవల వారిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. పెద్దల పంచాయతీలు అయినా భర్తలో ఏదో అనుమానం పెనుభూతమైంది. అతనిలోని ఆందోళన ఆవేశమైంది. జీవితాంతం తోడుంటానని భార్యకు ఇచ్చిన మాట మరిచి విచక్షణారహితంగా ఆమెను కానరాని లోకాలకు సాగనంపాడు. ఆపై ఏమీ ఎరగనట్టు తన భార్య కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఆ ప్రబుద్ధుడు. ఈ దారుణం కేంద్ర పాలిత ప్రాంతం యానాంలో జరిగింది.యానాం కనకాలపేట గ్రామంలో నివసించే చెక్క అప్పారావు తన భార్య రేఖను హత్య చేశాడు. కొంత కాలంగా తరచూ వారిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నట్లు బంధువులు తెలిపారు. ఈ క్రమంలోనే భార్యపై అనుమానం పెంచుకున్న అప్పారావు ఆమెను మట్టుపెట్టాడు. ఆపై మృతదేహాన్ని 5 కిలోమీటర్ల దూరంలోని గణపతినగర్ వద్ద గోదావరి నదీ పాయలో పడేశాడు. తిరిగి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో తన భార్య కనిపించడం లేదంటూ చెప్పాడు. వారితో కలిసి యానాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశాడు. ఇక్కడే అసలు కథ మొదలైంది.భార్య ఎప్పుడు ఇంటి నుంచి బయటకెళ్లింది ఎక్కడికి వెళ్లింది ఎలా వెళ్లింది తనతోపాటు ఏమైనా తీసుకుని వెళ్లిందా అని పోలీసులు పలు వివరాలు అడిగారు. ఈ క్రమంలో అప్పారావు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. దీంతో తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. సీఐ సురేష్ బాబు నేతృత్వంలోని బృందం నిందితుడిని తీసుకుని ఘటన స్థలానికి చేరుకుని గోదావరిలో తేలియాడుతున్న మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వద్దని చెప్పినా వినకుండా తమను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్న తన కుమార్తె రేఖ హత్యకు గురి కావడంతో ఆమె తండ్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# సెల్‌ఫోన్ తెచ్చిన తంటా ఆంధ్రా, మణిపూర్ విద్యార్థినుల మధ్య ఘర్షణ

**నర్సింగ్ కళాశాలలో ఆంధ్రా, మణిపూర్ విద్యార్థినుల మధ్య వివాదం**

**సెల్‌ఫోన్ మిస్సింగ్ అంశంలో విద్యార్థినుల మధ్య మొదలైన ఘర్షణ**

**మణిపూర్ విద్యార్థినులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**




కాకినాడ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో సెల్‌ఫోన్ అంశంలో విద్యార్థినుల మధ్య తలెత్తిన వివాదం చినికి చినికి గాలి వానలా మారింది. ఏపీ, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థినుల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ మొదలైంది. ఇది ఏకంగా మణిపూర్ సీఎంవో వరకు వెళ్లడం చర్చనీయాంశమైంది. అక్కడ్నుంచి వచ్చిన సమాచారంతో అధికారులు కళాశాలకు చేరుకుని ఇరువర్గాల విద్యార్థినులకు సర్ది చెప్పారు. మణిపూర్ విద్యార్థినులను మరో సురక్షిత హాస్టల్‌కు తరలించారు.సెల్‌ఫోన్ మిస్సింగ్ – విద్యార్థినుల మధ్య ఘర్షణ: కాకినాడ నగర పరిధిలోని ర.ఖ. కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో విద్యార్థినుల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. ఓ మొబైల్ ఫోన్ మిస్సింగ్ వివాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. మణిపూర్‌కు చెందిన విద్యార్థిని తన ఫోన్ పోయిందంటూ ఇటీవల సర్పవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తర్వాత అది దొరికినా ఆ వివాదం ముదిరింది.దీంతో ఆంధ్రా, మణిపూర్ విద్యార్థినులు తొలుత కళాశాలలో తర్వాత రోడ్డుపైకి వచ్చి గొడవపడి తోపులాటకు దిగారు. ఆంధ్ర విద్యార్థిని తలకు గాయమవడంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు రెండు కుట్లు వేశారు. అనంతరం ఎలాంటి కేసూ వద్దంటూ ఆమె డిశ్చార్జయి వెళ్లిపోయింది. ఘటనపై మణిపూర్ విద్యార్థులు మెయిల్ ద్వారా ఆ రాష్ట్ర సీఎంవోకు ఫిర్యాదు చేశారు. అక్కడ్నుంచి వచ్చిన సమాచారంతో అధికారులు కళాశాలకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మణిపూర్ విద్యార్థులను సమీపంలోని సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేసిన మరో హాస్టల్‌కు తరలించారు. అక్కడ వారికి వసతి, ఆహారం తదితర సౌకర్యాలను కల్పించారు."మేము పూర్తిగా సురక్షితంగా ఉన్నాం. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు. ఈశాన్య ప్రాంత విద్యార్థినులకు ప్రత్యేక వసతి కల్పించారు. రేపటికల్లా సమస్య పరిష్కారమవుతుందని భావిస్తున్నాం.మొబైల్ ఫోన్‌కు సంబంధించి చిన్నపాటి అపార్థం వల్లే వివాదం తలెత్తిందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందుమాధవ్ స్పష్టం చేశారు. విషయం తెలిసిన వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాల విద్యార్థినులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా పరిష్కరించారని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఎస్పీ చెప్పారు. నార్త్‌ఈస్ట్ విద్యార్థులతో పాటు స్థానిక విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. విద్యార్థినులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు."విద్యార్థుల మధ్య ఘర్షణ పూర్తిగా పరిష్కారమైంది. పరిస్థితి అదుపులో ఉంది. ఫోన్ చోరీ విషయంలో మణిపూర్, నాగాలాండ్ విద్యార్థులు–స్థానిక విద్యార్థుల మధ్య వివాదం జరిగింది. ఇప్పటికే ఫోన్ రికవరీ చేసి బాధిత విద్యార్థికి అందజేశారు. సమాచారం అందగానే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. విద్యార్థులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.ఇతర రాష్ట్రాల విద్యార్థుల రక్షణకు పూర్తి బాధ్యత ఉంటుంది. తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు." – హరేంధిర ప్రసాద్, కాకినాడ జిల్లా కలెక్టర్

# సురేఖను ఈసారి కాపాడలేను

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**

**కొండా సురేఖను ఈసారి కాపాడలేనన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**

**సీఎం రేవంత్‌పై సుస్మిత వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయని స్పష్టీకరణ**

**రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలు మాత్రం పరిధి దాటలేదన్న మహేశ్ గౌడ్**





తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత వ్యాఖ్యల వివాదం మరింత ముదురుతోంది. ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అవకాశం ఉన్నప్పుడు సురేఖను కాపాడానని, కానీ ఇప్పుడు ఆమెను కాపాడే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయని ఆయన స్పష్టం చేశారు.నిజామాబాద్‌తో పాటు పలుచోట్ల మీడియాతో మాట్లాడిన మహేశ్ గౌడ్, సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి మాట్లాడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, ఆమె ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు ఉంటాయని వివరించారు. ఈ వ్యాఖ్యలు పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా ఉన్నాయని, వీటిని ఉపేక్షించేది లేదని అన్నారు.మరోవైపు, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మల్లు రవి నేతృత్వంలో శనివారం గాంధీ భవన్‌లో సమావేశం జరిగింది. కొండా సురేఖ సమర్పించిన వివరణను కమిటీ పరిశీలించింది. కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని సురేఖ చెప్పినప్పటికీ, కమిటీ దానితో ఏకీభవించలేదు. మంత్రిగా ఉన్న సురేఖ ఆ వ్యాఖ్యలను ఖండించకపోవడం తప్పని అభిప్రాయపడింది. అయితే, తుది నిర్ణయం తీసుకోకుండా మరిన్ని సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది.ఇదే సమయంలో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేయడం గమనార్హం. కేవలం సురేఖ కుమార్తె వ్యాఖ్యలపైనే పార్టీ తీవ్రంగా దృష్టి సారించినట్లు ఆయన మాటల ద్వారా వెల్లడైంది.

# రూమర్స్‌పై గోవిందా సీరియస్.. రూ.100 కోట్ల దావా హెచ్చరిక!



బాలీవుడ్ నటుడు, మాజీ ఎంపీ గోవిందా తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించాడు. తన పెళ్లికి సంబంధించి తప్పుడు, నిరాధారమైన సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరిస్తూ పబ్లిక్ నోటీసు జారీ చేశాడు. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, మీడియా సంస్థలు, కంటెంట్ క్రియేటర్లు ఎవరైనా తన గురించి లేదా తన కుటుంబం గురించి కల్పిత, ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచురించవద్దని ఈ నోటీసులో స్పష్టం చేశాడు.గోవిందా భార్య సునీతా అహూజా, నటి రాఖీ సావంత్‌తో జరిపిన సంభాషణ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయిన మరుసటి రోజే ఈ నోటీసు వెలువడటం గమనార్హం. నటి రాణి స్వర్ణకర్‌ను గోవిందా పెళ్లి చేసుకోవాలనుకోవడంతోనే తాను విడాకుల పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నానని ఆ సంభాషణలో సునీత చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే గోవిందా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాడు.ఫొటోలు, వీడియోలు, మార్ఫింగ్ చిత్రాలు, డీప్‌ఫేక్‌లు, ఏఐ టెక్నాలజీతో తన అనుమతి లేకుండా వాయిస్, ఇమేజ్, గుర్తింపును వాడుకోవడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని నోటీసులో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత 2023, ఐటీ చట్టం 2000 ప్రకారం సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.దోషులుగా తేలిన వారి నుంచి రూ.100 కోట్ల వరకు నష్టపరిహారం క్లెయిమ్ చేయడంతో పాటు, వారి బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం, ఆస్తుల లావాదేవీలపై ఆంక్షలు, పాస్‌పోర్టుల జప్తు వంటి చర్యల కోసం కూడా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించాడు. తన పబ్లిక్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు వ్యవస్థీకృతంగా పుకార్లు వ్యాపింపజేస్తున్నారని గోవిందా ఆందోళన వ్యక్తం చేశాడు.

# ఈ లక్షణాలు కనిపిస్తే కిడ్నీలు డేంజర్ లో ఉన్నట్లే - నిర్లక్ష్యం చేయద్దు



శరీరంలోని ప్రధాన భాగం కిడ్నీలు. కిడ్నీలు రక్తాన్ని శుభ్రం చేస్తాయి. మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, పలు ఇతర కారణాల వల్ల కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తుంది. దీంతో అనేక కిడ్నీ సమస్యలు వస్తాయి. కిడ్నీలు డ్యామేజ్ అయితే కొందరిలో లక్షణాలు ఏమీ బయటకు కనిపించవు. కానీ చాలా వరకు వ్యక్తులలో లక్షణాలను ముందుగానే పసిగట్టవచ్చు. ఆ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే తగిన సమయంలో చికిత్స తీసుకుని కిడ్నీలను రక్షించుకోవచ్చు. దీంతో కిడ్నీలకు కలిగే ప్రమాదం తప్పుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీల పనితీరు పైన మనకు ఎప్పటికప్పుడు స్పష్టమైన సంకేతాల అందుతాయి. వీటిని జాగ్రత్త గా గమనిస్తూ అవసరమైన చికిత్స తీసుకోవటం ద్వారా ముప్పు తప్పించుకోవచ్చు. కిడ్నీలు డ్యామేజ్ అయినప్పుడు లేదా డ్యామేజ్ అవుతున్న సమయంలో మూత్రంలో పలు మార్పులు కనిపిస్తాయి. ముఖ్యంగా తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట ఈ అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది. మీకు షుగర్ లేకపోయినా తరచూ మూత్రం వస్తుందంటే మీ కిడ్నీల సమస్య ఉందని అనుమానించాలి. మూత్రంలో నురుగు వస్తున్నా జాగ్రత్త పడాలి. మూత్రంలో ప్రోటీన్ ఉంటే ఇలా నురుగు కనిపిస్తుంది. వాస్తవానికి ఇది ప్రమాదకరం. అలాగే కొందరికి మూత్రంలో రక్తం పడుతుంది. దీన్నే హెమటురియా అంటారు. ఇది కూడా ఒక ప్రమాదకరమైన స్థితిగానే భావించాలి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. %ూశ్రీంశీ =ఘు‌౦% తిరుపతి వెళ్లే భక్తులకు ఊహించని వరం - ఇక నుంచి..!! కిడ్నీల సమస్యలు ఉన్న వారి శరీరంలో ద్రవాలు ఎక్కువగా పేరుకుపోతాయి. దీంతో వారి పాదాలు, చేతులు, మడమలు, కాళ్ల భాగాలు వాపులకు గురవుతాయి. కొందరికి ముఖం కూడా ఉబ్బిపోయి కనిపిస్తుంది. కళ్ల కింద కూడా వాపులు కనిపిస్తాయి. కిడ్నీలు డ్యామేజ్ అయ్యాయని చెప్పేందుకు ఇవి ప్రధానమైన సంకేతాలుగా భావించాలి. కిడ్నీ సమస్య ఉన్నవారికి నీరసం, అలసట ఉంటాయి. చిన్న పనిచేసినా విపరీతంగా అలసిపోతారు. వాతావరణం వెచ్చగా ఉన్నప్ పటికీ చేతులు, పాదాలు మాత్రం చల్లగా ఉంటాయి. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతుంటాయి. కిడ్నీలు డ్యామేజ్ అయిన లేదా అవుతున్న వారిలో శరీరంలో టాక్సిన్లు అధిక మొత్తంలో ఉత్పత్తి అవుతాయి. చర్మం తరచూ దురదగా ఉంటుంది. పొడిబారి దురద పెడుతుంది. అలాగే ఆకలి లేకపోవడం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం ఇవన్నీ కిడ్నీ డ్యామేజ్‌కు సంకేతాలుగా అర్థం చేసుకోవాలి. ఈ లక్షణాలు అయినా కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవటం ద్వారా కిడ్నీలను కాపాడుకొనే అవకాశం కలుగుతుంది.

# నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ!



అర్ధరాత్రి.. అంతా గాఢనిద్రలో నిద్రిస్తున్నప్పుడు, కొంతమంది హఠాత్తుగా లేస్తారు. పక్కన ఎవరో ఉన్నట్లు అనిపించిందంటూ కంగారు పడుతుంటారు. నిద్రలో ఎవరో గొంతు నులిమినట్లుగా ఉందని భయపడతారు. ఈ పరిస్థితిని నైట్ టెర్రర్ లేదా స్లీప్ టెర్రర్ అంటారు. ఇది ఓ రకమైన 'స్లీప్ డిజార్డర్'గా నిపుణులు చెబుతున్నారు. అసలు నైట్ టెర్రర్‌కు కారణాలు ఏంటి? పిల్లల్లో ఈ సమస్య ఉంటే తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్నది ఇప్పుడు తెలుసుకుందాం!నైట్ టెర్రర్‌కు గురైన సమయంలో ఆ వ్యక్తి పూర్తిగా మేల్కొనరు. కానీ, భయంతో వణికిపోతారు. ఉదయం లేచాక ఆ విషయం గురించి స్పష్టంగా గుర్తుండదు. ఇది ఎక్కువగా చిన్న పిల్లల్లో కనిపిస్తుందంటున్నారు నిపుణులు. కొంతమంది పెద్దల్లోనూ తరచూ ఇలా జరుగుతూ ఉంటుందట. మానసిక ఒత్తిడి, ఆందోళన, అలసట, నిద్రలేమి దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నారు. కొన్నిసార్లు జ్వరం లేదా ఏదైనా అనారోగ్య సమస్య ఉన్నప్పుడు కూడా ఈ నైట్ టెర్రర్ కనిపించే అవకాశం ఉంది. రాత్రి భయాలు నిద్రలేమి, ఒత్తిడి, జ్వరం, కొన్ని మందులు లేదా అంతర్లీన నిద్ర రుగ్మతలతో ముడిపడి ఉంటాయని ంశ్రీవవజూటశీబఅఘ్‌ఆశీఅ అధ్యయనం పేర్కొంది.

**లక్షణాలు :**

చెమటలు పట్టడం.

అరుపులు లేదా ఏడుపులు.

వేగంగా శ్వాస తీసుకోవడం

వేగవంతమైన హృదయ స్పందన రేటు.

వేగవంతమైన, హింసాత్మక కదలికలు (కొట్టడం).

నిద్రలో నడవడం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయని ఎశ్రీవజవశ్రీఖఅ఼ఎశ్రీఆఅఆఒ పేర్కొంది.

చాలాసార్లు పేషెంట్స్‌కి నిద్రలో భయం అనిపించడం, ఎవరో పక్కన ఉన్నట్టు, తమని పట్టుకుంటున్నట్టు అనిపించడం జరుగుతుంటుంది. మోస్ట్ ఆఫ్ టైమ్స్ ఈ సమస్యను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. నైట్ టైం బాగా నిద్రపోవడానికి కొన్ని మందులు ఇస్తాం. దీంతో ఈ ప్రాబ్లం సాల్వ్ అయిపోతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ లాంటివి ఉంటే దగ్గరలోని సైకియాట్రిస్టును సంప్రందిస్తే మంచిది - డా. బోయనపల్లి ఫిలిప్ కుమార్, సైకియాట్రిస్ట్

**పిల్లల్లో ఈ సమస్య ఉంటే :**

నైట్ టెర్రర్ సమయంలో పిల్లలు నిద్రలోనే ఉంటారు. కాబట్టి, వారిని మేల్కొలిపే ప్రయత్నం చేయొద్దంటున్నారు నిపుణులు. వారిని నెమ్మదిగా బుజ్జగిస్తూ మళ్లీ పడుకోబెట్టాలని చెబుతున్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు పక్కన ఉండాలని సూచిస్తున్నారు.అలాగే, పిల్లలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలని చెబుతున్నారు. ఫోన్లు, టీవీలను ఎక్కువ సేపు చూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.తగినంత నిద్ర ఉండాలని చెబుతున్నారు. అది కూడా రోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేయాలంటున్నారు.వయసు పెరిగే కొద్దీ ఎలాంటి చికిత్స లేకుండానే పిల్లల్లో స్లీప్ టెర్రర్ మాయమవుతుందని తెలియజేస్తున్నారు.ఒకవేళ స్లీప్ టెర్రర్ సమస్య తీవ్రంగా ఉంటే వైద్య నిపుణులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.నిద్ర భయాలు భద్రతా ప్రమాదానికి కారణమైతే, నిద్రకు అంతరాయం కలిగిస్తే, కాలక్రమేణా తగ్గకపోతే లేదా తరచుగా సంభవిస్తే చికిత్స అవసరం కావచ్చని ఝ఼ఎశీఎశ్రీఆఅఆఒ అధ్యయనం పేర్కొంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :** నైట్ టెర్రర్ సాధారణంగా కొంత సమయం మాత్రమే ఉంటుంది. ఈ సమస్య ఉన్నవారు వీలైనంత వరకు ప్రతిరోజు ఒకే సమయానికి నిద్రపోవడం మంచిదంటున్నారు నిపుణులు. 7 నుంచి 8 గంటల పాటు రాత్రి నిద్రపోయాలని చెబుతున్నారు. ఈ క్రమంలో రాత్రివేళ మొబైల్, టీవీ చూడడం తగ్గించాలని సూచిస్తున్నారు. యోగా, మెడిటేషన్ లాంటివి చేస్తే మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయని పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం కూడా మేలంటున్నారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే నైట్ టెర్రర్స్ తగ్గే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఇది ప్రమాదకరమైన సమస్య కాకపోయినా.. నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు. ఒకవేళ తరచూ నిద్రలో భయం, ఆందోళన కలుగుతూ ఉంటే సంబంధిత నిపుణులు సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. మీ సమస్యను వివరించి తగిన సూచనలు పాటించాలని తెలియజేస్తున్నారు.

# కాఫీ తాగితే లివర్ క్యాన్సర్ దూరం!

## నిపుణులు ఏమంటున్నారో తెలుసా

## కాఫీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు!

## మితంగా తీసుకోవాలని సూచన



ఉదయం లేవగానే కాఫీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. ఇది నూతన ఉత్సాహాన్ని, ఏకాగ్రతను పెంచుతుంది. ఇంతే కాకుండా, శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటైన కాలేయానికి రక్షణ అందిస్తుందని పరిశోధనలు చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!రోజువారీ కాఫీ వినియోగాన్ని రెండు కప్పులకు పెంచడం వల్ల, అత్యంత సాధారణ కాలేయ క్యాన్సర్ రకమైన 'హెపటోసెల్యులర్ కార్సినోమా' వచ్చే ప్రమాదం సుమారు 35 శాతం తగ్గుతుందని చీఛ్‌ఆశీఖ్రీ ాఆఎతీఖ్రీతీఎ శీట వీవఎఆఒఆఅవ అధ్యయనం పేర్కొంది. మద్యపానం, హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×) వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా ఈ ఫలితాలు సానుకూలంగానే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.దకాఫీ కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని ఎలా తగ్గిస్తుంది? : కాఫీ అనేది కేవలం కెఫీన్ ఉన్న పానీయం మాత్రమే కాదు. ఇందులో పాలీఫెనాల్స్, డైటెర్పెనెస్, సహజ యాంటీ ఆక్సిడెంట్లతో సహా వెయ్యికి పైగా జీవక్రియలకు ఉపయోగపడే సమ్మేళనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఈ సమ్మేళనాలు వాపును తగ్గించగలవని, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నిరోధించగలవని చెబుతున్నారు. అంతేకాదు, లివర్ ఫైబ్రోసిస్ అభివృద్ధిని నెమ్మదింపజేయగలవని, లివర్ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఫలితంగా, కాలేయ వ్యాధులు తీవ్రమైతే వచ్చే 'సిర్రోసిస్', కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని కాఫీ తగ్గిస్తుందట.

**పరిశోధనలు ఏమి చెబుతున్నాయి?**

1966 నుంచి 2007 మధ్య జరిగిన అధ్యయనాలపై ఆధారపడిన ఒక మెటా-విశ్లేషణ ప్రకారం, రోజుకు రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం 43% తగ్గుతుందని చీఛ్‌ఆశీఖ్రీ ాఆఎతీఖ్రీతీఎ శీట వీవఎఆఒఆఅవ అధ్యయనం పేర్కొంది.రోజుకు రెండు కప్పుల కెఫీన్ ఉన్న కాఫీ తాగడం వల్ల ఎజజ ప్రమాదం 27% తగ్గగా, అదే పరిమాణంలో కెఫీన్ లేని కాఫీ తాగడం వల్ల ప్రమాదం 14% తగ్గిందని దీవీజీ జీశీబతీఖ్రీ ప్రచురించింది.ఎంత కాఫీ తాగాలి? : ఎంత తాగాలి అనేదానిపై అంతర్జాతీయంగా ఒకే విధమైన సిఫార్సు లేనప్పటికీ, మితంగా తీసుకోవడం వల్ల స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు నుంచి నాలుగు కప్పులు తాగితే ఆరోగ్యానికి మంచిదంటున్నారు. ఈ క్రమంలో ఫిల్టర్ కాఫీ అయినా, ఇన్‌స్టంట్ కాఫీ అయినా ఫలితం ఒకేలా ఉంటుందని అంటున్నారు. అయితే, అతిగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియలో అసౌకర్యం, నిద్రలేమి లేదా గుండె వేగం పెరగడం వంటి దుష్ప్రభావాలు కలగవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇవి వ్యక్తిగత సున్నితత్వంపై ఆధారపడి ఉంటాయని తెలియజేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే, మితంగా కాఫీ తాగడం అనేది కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక సులభమైన మార్గంగా పరిశోధనలు సూచిస్తున్నాయి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరట :**

**మద్యపానం, ధూమపానం :** లివర్ ఆరోగ్యం కోసం కాఫీ తాగుతున్నాం కదా అని మద్యపానం, ధూమపానం వంటివి కొనసాగిస్తే ఎలాంటి ప్రయోజనమూ ఉండదంటున్నారు నిపుణులు. కాఫీ వీటికి ప్రత్యామ్నాయం కాదని చెబుతున్నారు.

**వైద్య సలహా :** గుండె సమస్యలు, తీవ్రమైన ఆందోళన, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు లేదా గర్భిణులు కాఫీ విషయంలో డాక్టర్ల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**జీవనశైలి :** ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, సరైన బరువు మెయింటెయిన్ చేస్తూ, రెగ్యులర్‌గా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. ఇవన్నీ చేస్తూ కాఫీ తాగితే ఒక అదనపు రక్షణగా ఉంటుందని, అలానే భావించాలని సలహా ఇస్తున్నారు.

# మనో వికాసానికి




బాల సాహిత్యమే పునాదిమానవ జీవితానికి బాల్యం ఆధారభూతమైన దశ. ఈదశలో పిల్లల మనస్సు ఆకర్షణకు లోనవుతుంది, ఊహలకుగొప్ప స్థావరంగా ఉంటుంది. అలాంటి దశలో వారు చదివే, వినే, చూసే, అనుభవించే అంశాలే భవిష్యత్తు కాలంలో వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. పిల్లలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రేమ, ఆహారం, స్వచ్ఛమైన గాలి, ఆటలు ఎంత అవసరమో కళలు, కథలు, కవితలు, సంగీతం కూడా అంతే అవసరం. బాలసాహిత్యం అనేది పిల్లల కోసం రాసేది. అలా రాసిన బాల సాహిత్యం పిల్లల్లో తమదైన ఊహాశక్తి, జ్ఞానం, నైతిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కథలు, కవితలు, నాటికలు, జానపద గాథలు, ఇతర రూపాల్లో లభించే బాల సాహిత్యం పిల్లల మానసిక, భావోద్వేగ, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది. నిజానికి బాల సాహిత్యం ఎదుగుతున్న పిల్లల జీవితాల్లో ఒక అమూల్యమైన సంపద. ఇది వారి మనసును ఆకర్షిస్తూ, విజ్ఞానాన్ని అందిస్తూ, నైతిక విలువలను నేర్పిస్తుంది. భవిష్యత్ సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి బాల సాహిత్యం ఎంతో ముఖ్యమైనది. పిల్లలను ఉత్తమ తరంగా, పౌర సమాజంగా సంసిద్ధం చేయడానికి బాల సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మనం పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందించవచ్చు. బాల సాహిత్యం చదువడం వల్ల పిల్లల్లో ఊహాశక్తి రెక్కలు కట్టుకొని ఎగురుతుంది. మాయాజాల కథలు, సాహస గాథలు వారిలో కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి. ఇవి వారి సృజనాత్మక ఆలోచనలను పెంచి, సమస్యలను వినూత్నంగా పరిష్కరించే సామర్థ్యాన్ని అందిస్తాయి.

బాల సాహిత్యం వివిధ రూపాల్లో ఉంటుంది. వాటిద్వారా వారిలో భాషా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. సరళమైన, ఆకర్షణీయమైన శైలిలో రాసిన కథలు, కవితలు వారి పఠన, రచన, శ్రవణ సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి. బాలసాహిత్యం పిల్లలకు సత్యం, ధర్మం, సహానుభూతి, సహకారం వంటి నైతిక విలువలను కూడా నేర్పుతుందనే చెప్పవచ్చు. అలనాటి పంచతంత్రం, ఈసప్ కథలు వంటివి నీతి బోధనల ద్వారా పిల్లల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. వేమన, సుమతి పద్యాలు వాళ్లలో సృజనాత్మకతకు పాదులు వేస్తాయి. అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు చెప్పే కథలు, జానపద కథలు పాటల ద్వారా పిల్లలు తమ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకుంటారు. ఇది వారిలో సాంస్కృతిక గౌరవాన్ని, గుర్తింపును కలిగిస్తుంది. బాలలు కథలు, కవితలు, పాటలు చదువడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఓర్పు, పట్టుదల వంటి గుణాలు పెరుగుతాయి. బాల సాహిత్యం పిల్లల్లో సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను రూపొందిస్తుంది. సమూహ కథలు, స్నేహగాథలు పిల్లలకు సహకారం, జట్టు కృషి, టీం స్పిరిట్ పక్కవారి భావాలను గౌరవించడం లాంటి అంశాలను నేర్పుతాయి. అంతేకాదు, సైన్స్ విజ్ఞాన సంబంధిత కథలు, కవితలు శాస్త్రీయ పిల్లల్లో జ్ఞానాభిరుచిని పెంచుతాయి. కథల ద్వారా పిల్లలు వివిధ భావోద్వేగాలను అర్థం చేసుకుంటారు. దుఃఖం, సంతోషం, భయం వంటి భావాలను నియంత్రించడం నేర్చుకుంటారు. బాల సాహిత్యం పిల్లలకు వినోదాన్ని అందిస్తూనే ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది వారి మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుంది.

ఇట్లా బాలల గురించి బాలల సాహిత్యం సినిమాలు సాంస్కృతిక రంగం గురించి చాలా మాట్లాడతాం. కానీ, మన దేశంలో పిల్లల కోసం చేస్తున్నదేమిటి? ఎంత? అని ఆలోచిస్తే జరుగుతున్నది చాలా స్వల్పమనే చెప్పాలి. ముఖ్యంగా పిల్లల సృజనాత్మక రంగంలో జరుగుతున్న కృషి చాలా తక్కువ. మలయాళం, బెంగాలీ, కన్నడ, కొంత మరాఠీ భాషల్లో మాత్రం ఎన్నదగిన కృషి జరుగుతున్నది. తెలుగులో బాల సాహిత్యం విరివిగానే వస్తున్నప్పటికీ ఇంకా నాణ్యమైన రచనలు రావాల్సి ఉన్నది. మరోవైపు బాల సాహిత్యకారులను ద్వితీయస్థాయి సృజనకారులుగా కాకుండా వారికి ఇవ్వాల్సిన గుర్తింపు ఇవ్వాల్సి ఉన్నది. సాహిత్య విషయాలు ఇట్లా ఉంటే సిన్మా సంగతి మరింత దారుణం. పిల్లల కోసం ప్రత్యేకంగా తీసిన వందల బాలల సినిమాలు ముంబై చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ గోదాముల్లో స్తబ్ధంగా పడి ఉన్నాయి. ఇక మన హైదరాబాద్‌లో జరగాల్సిన అంతర్జాతీయ స్థాయి పిల్లల సినిమాల పండుగకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తిలోదకాలిచ్చేశాయి. ఈ స్థితిలో బాల సాహిత్యకారులు మరో అంశాన్ని గమనించాల్సి ఉన్నది. ఇవ్వాళ ప్రాథమికోన్నత విద్యాసంస్థలన్నీ ఇంగ్లీష్ మాధ్యమానికే మొగ్గు చూపుతున్నాయి. భవిష్యత్తులో ఉద్యోగాల కోసమైనా, మరి దేనికోసమైనా ఇంగ్లిష్ తప్పనిసరి అనే వాదంతో తెలుగు బోధన అపురూపమైపోయిందనే చెప్పాలి. ఇక ఐటీ తదితర రంగాల్లో ఉన్నవాళ్లకు తెలుగు చదువడమే గగనమైపోయింది. అందుకే బాలసాహిత్య సృజనకర్తలు కేవలం తెలుగులోనే రాసి ఊరుకోకుండా వాటికి ఆంగ్లానువాదాలను కూడా జతచేసి ప్రచురించగలిగితే ఈ రోజుల్లోని ఇంగ్లిష్ మీడియం స్కూళ్లల్లో వాటికి సముచితమైన స్థానం లభిస్తుంది.

టీవీల్లో, ఇంటర్నెట్‌లో ఇంగ్లిషుకే అలవాటు పడిపోతున్న బాలలకు ద్విభాషా పుస్తకాలు ఎంతో మేలు చేస్తాయి. ఈ దిశలో పెద్దపల్లి లాంటి ఒక మారుమూల ప్రాంతంలో జరిగిన ఒక ప్రయత్నాన్ని అందరి దృష్టికి తేవాలని ఉన్నది. పుల్లూరి జగదీశ్వర్‌రావు అనే బాల సాహిత్యవేత్త 'లిటిల్స్' అనే ఒక కథల పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో రాసి ప్రచురించారు ఆయన ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో తహశీల్దార్‌గా పనిచేస్తున్నారు. విద్యాధికుడైన ఆయన పలు పత్రికల్లో కూడా వ్యాసాలు రాస్తారు. 'ఎడారి మొక్కలు' కథతో మొదలయ్యే ఈ కథా సంకలనంలో 24 కథలున్నాయి. అలతి అలతి మాటల్లో జీవకారుణ్యం, పర్యావరణం, జీవ వైవిధ్యం, కాలుష్యం వంటి అనేక అంశాలను కథలుగా ద్విభాషల్లో గుదిగుచ్చారు. ఈ కథలను చదివి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆకర్షితుడై 150 పేజీల 'లిటిల్స్' పుస్తకాన్ని తానే ముద్రించి పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లకు పంపిణీ చేయించారు. కలెక్టర్ శ్రీహర్ష రాసిన ముందుమాటలో 'పాఠశాల విద్యను అభ్యసిస్తున్న కాలం బాలబాలికలకు అత్యంత ముఖ్యమైన కాలం. వాళ్లు వ్యక్తులుగా రూపొందే క్రమం అక్కడే మొదలవుతుంది' అన్నారు. అది ముమ్మాటికీ నిజం. పుల్లూరి జగదీశ్వర్‌రావు వలె పిల్లల కోసం ద్విభాషా కథలు, కవితలు రాయడం, కలెక్టర్ శ్రీహర్ష లాగా ప్రోత్సహించి స్కూలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం రాష్ట్రమంతటా, అన్ని జిల్లాల్లోనూ జరగాల్సి ఉన్నది. అట్లయితేనే అర్థవంతమైన బాల సాహిత్యం అందుబాటులోకి వస్తుంది.

# అకస్మాత్తుగా కుంటుతున్నాడు..



మా బాబు వయసు మూడు సంవత్సరాలు. హుషారుగానే ఆడుకుంటాడు. ఇంతకుముందు ఎటువంటి ఆరోగ్య సమస్యలూ లేవు. అందరిలానే పరుగెత్తుతాడు, మాట్లాడతాడు. కానీ, వారం రోజులుగా తన నడకలో మార్పు కనిపిస్తున్నది. ఎందుకో కుంటుతున్నాడు. డాక్టర్‌కి చూపిస్తే.. నొప్పి ఉందని, కొన్ని నొప్పి తగ్గించే మందులు ఇచ్చారు. అవి వాడినా తగ్గలేదు. ఇప్పుడు ఏ వైద్యుడిని సంప్రదించాలి? మూడు సంవత్సరాల వయసు పిల్లలు చాలా హుషారుగా ఉంటారు. బాగా గెంతుతూ ఉంటారు. కుంటిగా నడవడం, నడకలో తేడా వచ్చిందంటే లోపల ఏదో సమస్య ఉండే ఉంటుంది. మీరు ఇప్పటికే వైద్యులకు చూపించామని చెబుతున్నారు. కానీ, ఏ డాక్టర్ అన్నది వివరించలేదు. పిల్లల వైద్యులతో తప్పని సరిగా చికిత్స చేయించాలి. ఎటువంటి గాయం లేకుండా, దెబ్బ కనిపించకుండా ఉన్నా.. పెద్దలు చూడనప్పుడు కిందపడి గాయపడవచ్చు. అవి కనిపించకపోవచ్చు. అందువల్ల నొప్పి, నడకలో మార్పు వస్తుంది. అలాంటి నొప్పి రెండు, మూడు రోజుల్లో సాధారణంగా తగ్గిపోవాలి. కొన్నిసార్లు జాయింట్స్ (కీళ్ల)లో, ఎముకలో, కండరాల్లో ఇన్‌ఫెక్షన్ ఉన్నా నొప్పి కలగడం, నడకలో మార్పు రావడానికి ఆస్కారం ఉంటుంది. ఆ ఇన్‌ఫెక్షన్ ఉంటే జ్వరం వస్తుంది. బిడ్డ హుషారుగా ఉండకపోవడం, రోజూ ఆడినట్టుగా ఆడకపోవడం జరుగుతుంది. కొన్నిసార్లు వారం, రెండు వారాలపాటు ఇన్‌ఫెక్షన్ ఉంటే కీళ్లలో నీరు చేరుతుంది. తుంటి ఎముక కీళ్లలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. ఈ ఇబ్బంది దానికదే తగ్గిపోతుంది. కొద్దిగా నొప్పి, కుంటుతూ నడవడం కనిపిస్తాయి. ఏది ఏమైనా, పిల్లల డాక్టర్, కుదిరితే పిల్లల ఎముకల డాక్టర్‌కి చూపిస్తే మంచిది. అవసరమైన ఎక్స్‌రే, స్కాన్, రక్తపరీక్షలు చేయించాలి. ఆ తర్వాత వైద్యుల సలహాలు పాటించాలి.

# రోజూ రాత్రి పూట నిద్రకు ముందు గ్లాస్ పసుపు పాలను తాగండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. దీంతో యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. గాయం త్వరగా మానడమే కాకుండా, ఇన్‌ఫెక్షన్ అవకుండా అడ్డుకుంటుంది. ఇదే కాకుండా పసుపుతో ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. అలాగే పాలను కూడా చాలా మంది రోజూ తాగుతూనే ఉంటారు. అయితే రాత్రి పూట పాలలో పసుపును కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు కలిపిన పాలనే గోల్డెన్ మిల్క్ అని కూడా పిలుస్తారు. ఈ మిశ్రమం పలు వ్యాధులనుతగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగడం వల్ల అనేక వ్యాధులనునయం చేసుకోవడంతోపాటుపలుఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**వాపులు, నొప్పులు..**

పసుపు పాలలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పాలను సేవిస్తే కణజాల స్థాయిలో వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పసుపులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడతుంది. చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**రోగ నిరోధక శక్తికి..**

పసుపు కలిపిన పాలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి వ్యాధులు తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలపై శరీరం పోరాటం చేస్తుంది. గొంతు నొప్పి, ఇతర శ్వాసకోశ సమస్యలను తగ్గించుకోవచ్చు. పసుపు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులను శరీరం సులభంగా జీర్ణం చేస్తుంది. అజీర్తి, తగ్గుతాయి. పసుపు కలిపిన పాలను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**మెదడు పనితీరుకు..**

పసుపులో ఉండే కర్‌క్యుమిన్ మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. నాడీ మండల గా ఏర్పడేలా చేస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. కర్‌క్యుమిన్ యాంటీ డిప్రెసెంట్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల పసుపు పాలను తాగితే మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. ఇలా పసుపు పాలు మనకు అనేక విధాలుగా మేలు చేస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది

# నిమ్మ ఆకులను ఇలా వాడితే ఎన్నో ప్రయోజనాలు.. ఏయే వ్యాధులకు పనిచేస్తాయంటే..?

నిమ్మకాయలనువాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. నిమ్మకాయలను వాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. కొందరు గోరు వెచ్చని నీటిలో కలిపి సేవిస్తుంటారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మరసం మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎంతో పురాతన కాలం నుంచే నిమ్మకాయలను ఆహారంగా, ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అనేక సంప్రదాయ వైద్య విధానాల్లోనూ నిమ్మకాయలను వాడుతారు. అయితే కేవలం నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి వ్యాధులను తగ్గిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. నిమ్మ ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిమ్మ ఆకుల టీలో అల్లం రసం కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మెదడు ప్రశాంతంగా మారుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ ఆకుల టీని సేవిస్తుంటే నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. టెన్షన్ మొత్తం తగ్గిపోయి ప్రశాంతంగా మారుతారు. అలసట, నీరసం తగ్గిపోతాయి.నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. నిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన టీని రోజుకు 2 సార్లు తాగుతుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఆ ఆకుల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు



తగ్గిపోతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.నిమ్మ ఆకులు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని చెట్టు నుంచి తెంపిన తరువాత శుభ్రంగా కడగాలి. లేదంటే ఆకులపై ఉండే కృత్రిమ ఎరువులు, క్రిమి సంహారక మందుల తాలూకు అవశేషాలు మన శరీరంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతిలో పె సేకరించిన ఆకులను వాడితే మంచిది. కొందరికి సిట్రస్ అలర్జీ ఉంటుంది. అలాంటి వారు నిమ్మ ఆకులను ఉపయోగించకూడదు. గర్భిణీలు, వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. నిమ్మ ఆకులతో తయారు చేసిన నీళ్లను స్నానం చేసే నీటిలో పోసి ఆ నీటితో స్నానం చేస్తే శరీరం తాజాగా మారుతుంది. చెమట వాసన రాకుండా ఉంటుంది. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో కొద్దిగా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసికాసేపు అయ్యాకకడిగేయాలి. ఇలాచేస్తుంటే ముఖంని గారి ంపునుసంతరించుకు ంటు ంది. నిమ్మ ఆకుల పేస్ట్‌లో పెరుగు కలిపి జుట్టుకు రాస్తుంటే జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా నిమ్మ ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు

# నాలుక పగలకుండా ఉండాలంటే పైనాపిల్ పండ్లను అసలు ఎలా తినాలి..?



వీటితో కలిగే లాభాలు ఏమిటి..? పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అందుకనే ఈ పండ్లను నేరుగా తినేందుకు ఇష్టపడరు. పైనాపిల్ పండ్లలో బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను జీర్ణం చేస్తుంది. అందుకనే ఈ పండ్లను తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే ఈ పండ్ల ముక్కలపై కాస్త ఉప్పు చల్లి తినాలి. లేదా పైనాపిల్ ముక్కలను పెనంపై కాస్త వేయించి రోస్ట్‌లా చేసి తినాలి. దీంతో బ్రొమెలెయిన్ ప్రభావం తగ్గుతుంది. నాలుక పగలదు. ఇక పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**నాన్ వెజ్ సులభంగా జీర్ణం..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు సహాయం చేస్తుంది. ముఖ్యంగా ప్రోటీన్లను త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అందువల్ల నాన్ వెజ్ వంటి ఆహారాలను తింటే సులభంగా జీర్ణం అయ్యేందుకు గాను పైనాపిల్ ముక్కలను తినాలి. ఈ పండ్లను తింటే అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఏర్పడకుండా ఉంటాయి. పైనాపిల్ పండ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవాలంటే పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. పైనాపిల్ పండ్లలో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. ఎముకలు దృఢంగా మారేలా చూస్తుంది. పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే చాలు మనకు రోజుకు కావల్సిన మాంగనీస్ లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో విటమిన్ సితోపాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

పైనాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. అయితే పైనాపిల్ పండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ రోజుకు ఒక కప్పుకు మించి తినరాదు. తింటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ పడదు. వికారం, వాంతులను కలగజేసే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు కూడా ఈ పండ్లను తినకూడదు

# ఈ సీజన్‌లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?

వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్‌లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వికారం, జీర్ణ సమస్యలకు..అల్లం టీని తాగడం వల్ల వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ



సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి.

# మతిమరుపు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుందా..? అయితే ఈ ఆహారాలను రోజూ తినండి..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. ఇది తీవ్రతరం అయితే అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నప్పటికీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారు. మెదడు పనితీరు మందగించినట్లు అనిపిస్తుంది. దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. అలాంటి వారు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. మతిమరుపు అనేది పలు రకాల కారణాల వల్ల వస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్ల లోపం ఉంటే ఈ సమస్య ఎదురవుతుంది. అందుకు గాను కొన్ని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందా

**.చేపలు..**

చేపలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే డోకోసాహెగ్జాఇనోయిక్ యాసిడ్ (డీహెచ్ఏ) కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థ కణాలు ఉత్తేజితం అవుతాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటుంటే మతిమరుపు సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మనకు అనేక రకాల బెర్రీ పండ్లు సైతం అందుబాటులో ఉన్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో మెదడు కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. మెదడు కణాలు ఉత్తేజితం చెంది ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల మెదడు చురుగ్గా మారుతుంది. మతిమరుపు తగ్గుతుంది.

**ఆకుకూరలు..**

ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను మెదడుకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. పాలకూర ఈ జాబితాలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందులో విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్, మెగ్నిషియం, కాపర్, ఐరన్ వంటి పోషకాలు నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మతిమరుపు సమస్య తగ్గేలా చేస్తాయి.

**కోడిగుడ్డు..**

రోజూ ఒక కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎలాంటి రోగాలు రావని వైద్యులు చెబుతుంటారు. అయితే రోజుకు ఒక గుడ్డును తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తుంది. కోడిగుడ్లలో కోలిన్ ఉంటుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుడ్లలో ఉండే విటమిన్లు బి6, బి12, ఫోలేట్ వయస్సు మీద పడడం వల్ల మెదడు కణాలు క్షీణించే రేటును తగ్గిస్తాయి. దీంతో మెదడు ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అయితే కోడిగుడ్డులో ఉండే పచ్చని సొనను తింటేనే ఈ లాభాలు కలుగుతాయి. అలాగే పసుపు కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పసుపు కలిపిన పాలను తాగుతుంటే మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెదడు కణాలు నిర్మాణమవుతాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా పలు ఆహారాలను తరచూ తీసుకుంటుంటే మతిమరుపు సమస్యను తగ్గించుకోవచ్చు

# అసలు మునగాకులను ఎలా తినాలి..? వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..**

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..**

మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..**

క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు

# లోన్ వర్సెస్‌సొంత నిధులు' - కారు కొనడానికి ఏది మంచి ఆప్షన్!

**కారు కొనడం మధ్యతరగతి ప్రజల కల బడ్జెట్ కు అనుగుణంగా కారు కొనుగోలు కోసం ప్లానింగ్ అయితే ఏ పద్ధతిలో కొనాలో వివరిస్తున్న నిపుణులు**



సొంతంగా ఒక కారు కొనుక్కొని ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో టూర్‌కు వెళ్లాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అందుకే చిన్నదో, పెద్దదో కారు కొనుక్కుంటుంటారు. ఇక పండగల సీజన్‌వస్తుందంటే ఎక్కువ మంది కొత్త కారు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తుంటారు. కారణం ఆఫర్లు, డిస్కౌంట్‌లు ఉండటంతో పాటు జీరో డౌన్‌పేమెంట్, ఈఎంఐ ఆప్షన్‌అంటూ రకరకాల ఆఫర్లు కంపెనీలు ప్రకటిస్తాయి. అయితే కారు కొనే విషయంలో అంటే, కొద్దిమంది లోన్‌ద్వారా కారు కొంటే, మరికొద్దిమంది చేతిలో ఉన్న డబ్బు మొత్తం పెట్టి కొంటుంటారు. అసలు ఈ రెండింటిలో ఏది మంచిదిఅనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.కారు కొనుగోలు కోసం బ్యాంకు రుణాన్ని తీసుకోవాలి అనే దానికి బలం చేకూర్చే అంశం.. చేతిలో ఉండే నగదు లభ్యతను కాపాడుకోవడం అంటున్నారు నిపుణులు. 2026 జులై నాటికి దేశంలో వార్షిక వినియోగదారుల ద్రవ్యోల్బణం 4.45 శాతంగా నమోదైందని, ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో చేతిలో తగినంత అత్యవసర నిధి ఉండటం చాలా అవసరమంటున్నారు. కారు కొనుగోలు చేయడం కోసం పొదుపు మొత్తాన్ని పూర్తిగా ఖాళీ చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ మంచి నిర్ణయం కాబోదని, వైద్య అత్యవసర పరిస్థితులు, హఠాత్తుగా వచ్చే ఉద్యోగ మార్పులు, లేదా జీవితంలో ఎదురయ్యే ఊహించని ఇతర సవాళ్లకు ఉద్దేశించిన అత్యవసర నిధిని కారు డౌన్‌పేమెంట్‌కు లేదా పూర్తి నగదు చెల్లింపు కోసం వాడకూడదంటున్నారు. కారు కొనుగోలు చేసిన తర్వాత పొదుపు నిధులు క్షీణించిపోయే ప్రమాదం ఉంటే, తక్కువ వడ్డీతో లభించే రుణాన్ని ఎంచుకోవడమే శ్రేయస్కరం అంటున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, ఎక్కువ వడ్డీ రేటుతో బయట రుణాలు తీసుకోవాల్సిన అవసరం లేకుండా చేతిలో ఉన్న సొమ్ము రక్షణగా నిలుస్తుందని సూచిస్తున్నారు.అప్పు లేకుంటే చాలా: చాలామంది కారు కొనేందుకు చేతిలో తగినంత సొమ్ము ఉంటే, పూర్తిగా కారుకే ఖర్చు చేస్తుంటారు. కానీ, అప్పు లేకుండా ఉండటమే ఎల్లప్పుడూ సరైన మార్గం కాకపోవచ్చంటున్నారు. కారు కొనుగోలుకు అవసరమైన పూర్తి నగదు ఉంటే, ఆ నగదును కారుకు ఖర్చు చేయకుండా ఇతర సురక్షితమైన పెట్టుబడుల వైపు మళ్లించవచ్చంటున్నారు. బ్యాంకు మీ కారు రుణంపై వసూలు చేసే వడ్డీ రేటుకంటే, మీరు ఆ నగదును ఇతర తక్కువ నష్ట భయం గల పెట్టుబడి మార్గాల్లో లేదా సురక్షితమైన ఆస్తులలో పెట్టుబడిగా పెట్టి పొందే రాబడి ఎక్కువగా ఉంటే, అప్పుడు కొంత భాగాన్ని రుణంగా మార్చుకోవడం ఆర్థికంగా లాభదాయకం అవుతుందంటున్నారు. ఉదాహరణకు, కారు రుణాలపై తక్కువ వడ్డీ ఉండి, ఇతర సురక్షిత పెట్టుబడుల ద్వారా ఎక్కువ రాబడులు వచ్చే అవకాశం ఉన్నప్పుడు రుణం తీసుకోవడమే ఉత్తమం అని సూచిస్తున్నారు. దీనికి భిన్నంగా బ్యాంకు వడ్డీ రేట్లు చాలా అధికంగా ఉండి, అదనపు భారం పడే పరిస్థితి ఉంటే, చేతిలో ఉన్న నగదు ద్వారా చెల్లింపులు చేయడమే నికర విలువను కాపాడుకునేందుకు సరైన మార్గం అని సూచిస్తున్నారు.అదనపు ఖర్చులు చూసుకోవాలి: బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు కారు రుణాలపై ప్రకటించే ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు కేవలం ఒక భాగం మాత్రమే అంటున్నారు నిపుణులు. రుణాన్ని తీసుకున్నప్పుడు మొత్తం వ్యయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, ఈ మొత్తం వ్యయంలో వడ్డీతో పాటు ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, బీమా నిబంధనలు, ముందస్తు చెల్లింపు జరిమానాలు వంటి ఎన్నో హిడెన్‌ఖర్చులు ఉంటాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి రుణదాత రిటెయిల్ రుణాల కోసం తప్పనిసరిగా కీ ఫ్యాక్ట్స్ స్టేట్‌మెంట్ (కేఎఫ్ఎస్)ను అందించాల్సి ఉంటుందని, ఈ పత్రం ద్వారా రుణగ్రహీతలు మొత్తం రుణంపై అయ్యే అసలు ఖర్చును స్పష్టంగా అర్థం చేసుకోవచ్చంటున్నారు. కేవలం నెలవారీ ఈఎంఐ మొత్తాన్ని మాత్రమే చూసి మోసపోకుండా, రుణ కాల పరిమితి ముగిసే సరికి, చేతి నుంచి మొత్తం ఎంత సొమ్ము వెళుతుంది అనేది కేఎఫ్ఎస్ సాయంతో లెక్కించడం మంచిదని వివరిస్తున్నారు.అంచనా వేసుకోండి: కారు కొనుగోలుకు సంబంధించి అందరి ఆర్థిక ప్రణాళికలు ఒకే విధంగా ఉండవని, వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులు, పొదుపు సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. కారు కొన్నాకా కుటుంబ అవసరాలు, ఇతర లక్ష్యాలకు సరిపడా అదనపు నిధులు ఉంటే.. అప్పుడు నగదు రూపంలో పూర్తిగా చెల్లించి, కారును సొంతం చేసుకోవడం మంచి మార్గం అంటున్నారు. ప్రస్తుత అనిశ్చితి మార్కెట్‌లో కేవలం వడ్డీని తప్పించుకోవడమే లక్ష్యం కాకూడదని, మొత్తం ఆర్థిక సౌలభ్యాన్ని కాపాడుకోవడమే ప్రధాన ధ్యేయం కావాలని గుర్తుంచుకోమంటున్నారు. ఆర్థిక స్థితిగతులను బేరీజు వేసుకొని, ఈ రెండింటిలో సరైన మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా ప్రశాంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# హోమ్‌లోన్ తీసుకున్నారా కొత్త ప్రతిపాదనలు తెలుసా

**గృహరుణాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌డ్రాఫ్ట్‌ఫ్రేమ్‌వర్క్ వడ్డీ రేట్ల అమలుపై కీలక నిర్ణయాలు**



హోమ్‌లోన్ల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గృహ రుణాలపై ఫ్లోటింగ్ వడ్డీ రేట్లను రీసెట్ చేసే విధానంలో మార్పులు తేబోతోంది. ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ ఫ్రేమ్‌వర్క్‌ను విడుదల చేసింది. మరి, ఇంతకీ ఈ కొత్త నిబంధనలు ఏం చెబుతున్నాయివీటివల్ల రుణ గ్రహీతలపై ఎలాంటి ప్రభావం పడబోతోందిఅనేది ఈ స్టోరీలో చూద్దాం.హోమ్‌లోన్‌లు సాధారణంగా ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో ముడిపడి ఉంటాయి. అంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను తగ్గించినా, పెంచినా.. ఆ నిర్ణయానికి అనుగుణంగా బ్యాంకులు కూడా తమ వడ్డీ రేట్లను సవరించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం అన్ని బ్యాంకులూ ఈ మార్పులను వెంటనే సవరించడం లేదు. కొన్ని బ్యాంకులు నెలలు, ఏడాది వరకు కూడా సమయం తీసుకుంటున్నాయి. దీనివల్ల ఆ తగ్గింపు ప్రయోజనం రుణ గ్రహీతలకు అందడం లేదు. కొత్తగా ప్రతిపాదిస్తున్న మార్పు ఏంటి.ఇలాంటి పరిస్థితికి చెక్ పెట్టేలా కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. ఫ్లోటింగ్ రేట్ రుణాల వడ్డీ రేటును రీసెట్ చేసే వ్యవధి 3 నెలలకు మించకూడదు అని పేర్కొంది. అంటే వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు బ్యాంకులు కూడా 3 నెలల్లోపు తమ రుణాల వడ్డీ రేట్లను సవరించాల్సి ఉంటుంది. దీనివల్ల తగ్గిన వడ్డీ ప్రయోజనం రుణ గ్రహీతలకు త్వరగా అందే అవకాశం ఉంటుంది. ఇదే నిబంధన వడ్డీ రేట్లు పెరిగినప్పుడు కూడా వర్తిస్తుంది. అంటే, వడ్డీ రేట్లు పెరిగితే ఆ ప్రభావం కూడా రుణ గ్రహీతలపై త్వరగా పడే అవకాశం ఉంటుంది. ఈ ప్రతిపాదనలపై =దీ× సెప్టెంబర్ 11 వరకు బ్యాంకులు, సంబంధిత వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించనుంది. అనంతరం తుది నిబంధనలు ఫైనల్ చేసి, వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలు చేసే అవకాశం ఉందని సమాచారం.పర్సనల్, ఆటో ఫైనాన్స్‌కు వర్తిస్తుందా.ఈ మార్పు ప్రతిపాదన కేవలం హౌసింగ్‌రుణాలకు మాత్రమే వర్తిస్తుందాలేదంటే పర్సనల్, ఆటో ఫైనాన్స్‌కు కూడా వర్తిస్తుందాఅనే సందేహం వస్తుంది. దీనికి నిపుణులు క్లారిటీ ఇస్తున్నారు. ఆర్బీఐ చేసే ఈ కొత్త ప్రతిపాదన ఫ్లోటింగ్ రేట్ రుణాలకు మాత్రమే వర్తిస్తుందని చెబుతున్నారు. కాబట్టి స్థిరమైన వడ్డీ రేటుతో నడిచే వ్యక్తిగత, ఆటో ఫైనాన్స్ వంటి ఇతర రుణాలపై ఈ ప్రభావం ఉండదని తెలుస్తోంది. రాబోయే రోజుల్లో హౌసింగ్ లోన్ తీసుకోబోయే వారితోపాటు, ఇప్పటికే రుణాలు తీసుకున్న వారికి కూడా ఈ నిబంధనలు వర్తించనున్నాయి.మొత్తంగా చూస్తే, ప్రతిపాదన అమల్లోకి వస్తే, వడ్డీ రేట్లు పెంచినా, తగ్గినా సాధ్యమైనంత త్వరగా బ్యాంకులు ఆ నిర్ణయాన్ని అమలు చేయాలన్నదే ఈ ప్రతిపాదనలు ఉద్దేశ్యం. మరి, తుది నిర్ణయాల్లో ఏమైనా మార్పు చేస్తారాలేదంటే ఇదే డ్రాఫ్ట్‌ను ఫైనల్ చేస్తారాఅనేది చూడాల్సి ఉంది.

# పార్ట్‌టైమ్‌గా 3 నెలలు పని చేసిన స్టూడెంట్ నడిపి ఎంత సంపాదించాడో తెలుసా..




ఆధునిక కార్పొరేట్ వ్యవస్థలో భాగమైన 'గిగ్ ఎకానమీ', అల్గారిథమ్స్ అసలు ఎలా పనిచేస్తాయో ఆచరణాత్మకంగా అర్థం చేసుకోవడానికి బెంగళూరుకు చెందిన ఒక బీబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి చేసిన ప్రయోగం ఇప్పుడు సోషల్ మీడియాలో విశేష ఆదరణ పొందుతోంది. కళాశాల వేసవి సెలవులను సరదాగా గడపకుండా.. మూడు నెలల పాటు 'రాపిడో కెప్టెన్'గా బైక్ టాక్సీ నడుపుతూ డెలివరీ బాయ్‌గా పనిచేసిన తన అనుభవాలను, ఎదురైన సవాళ్లను ఆయన ఆన్‌లైన్ వేదికగా పంచుకున్నారు. ఈ విద్యార్థి ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు క్రమం తప్పకుండా పనిచేసేవాడు. ప్రారంభంలో యాప్ అల్గారిథమ్ అర్థం కాకపోయినా, మెజెస్టిక్, రైల్వే స్టేషన్లు, అధిక రద్దీ ఉండే ప్రాంతాల నుండి ఎక్కువ డిమాండ్ వస్తుందని త్వరగానే గ్రహించాడు. మధ్యాహ్నం పూట రైడ్లు తగ్గగానే.. ఆదాయం పడిపోకుండా ఉండటానికి ఫుడ్ డెలివరీలు కూడా చేసేవాడు. బెంగళూరు ట్రాఫిక్.. 3 కి.మీ దూరానికి 90 నిమిషాలు.. కారు వదిలేసి నడుచుకుంటూ ఇంటికి వెళ్లిన వ్యాపారవేత్త.. మంచి డిమాండ్ ఉన్న రోజుల్లో ఇంధన ఖర్చులు మినహాయించకుండా రోజుకు రూ. 1,200 వరకు సంపాదించేవాడు. తన సంపాదనను నిరూపిస్తూ డాష్‌బోర్డ్ స్క్రీన్‌షాట్‌లను కూడా పోస్ట్ చేశాడు. దీని ప్రకారం, మే నెలలో 96 ఆర్డర్లతో రూ. 5,650, జూన్ నెలలో అత్యధికంగా రూ. 16,660, జూలై నెలలో 233 ఆర్డర్లతో రూ. 14,222 ఆర్జించి తన పనిని ముగించాడు. హైదరాబాద్ ఐటీ ఉద్యోగులకు గుడ్ న్యూస్ ట్రాఫిక్ కష్టాలు తీర్చే 'డ్రైవర్ లేని పాడ్స్' రాకతో మారనున్న ప్రయాణం ఈ మూడు నెలల ప్రయాణం తనకొక అదనపు రాబడి మార్గంగా ఉపయోగపడినప్పటికీ.. గిగ్ వర్కర్ల జీవితంలోని అనిశ్చితిని కళ్లకు కట్టినట్లు చూపించిందని ఆ విద్యార్థి తెలిపాడు. పెట్రోల్ ఖర్చులు, ప్లాట్‌ఫారమ్ విధించే కఠినమైన నిబంధనలు, కస్టమర్ల ప్రవర్తన, రెస్టారెంట్లలో ఆహారం కోసం 20 నుండి 25 నిమిషాల పాటు వేచి చూడటం, నిరంతరం కస్టమర్లను చేరుకోవాలనే ఒత్తిడి వంటివి ఒక సాధారణ గిగ్ వర్కర్‌ను ఎంతగా శ్రమింపజేస్తాయో ప్రత్యక్షంగా చూశానని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా, మెజెస్టిక్ వంటి సున్నితమైన ప్రాంతాల్లో ఆటో డ్రైవర్ల నుండి తనకు ఎటువంటి బెదిరింపులు ఎదురుకాలేదని స్పష్టం చేశాడు. బెంగళూరు ట్రాఫిక్ కష్టాలకు చెక్.. అతి పెద్ద ఫ్లైఓవర్ వచ్చేస్తోంది.. ఎక్కడి నుంచి ఎక్కడికంటే.. సమస్యల లోతుల్లోకి వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకున్న ఈ బిజినెస్ విద్యార్థి వైఖరిని నెటిజన్లు ఎంతగానో కొనియాడారు. నేలకు పాతుకుపోయి విషయాలను నేర్చుకునే ఈ వైఖరి నిన్ను ఉన్నత శిఖరాలకు తీసుకెళు ్తుందని ఒక వినియోగదారుడు వ్యాఖ్యానించగా.. మరొకరు క్యాష్ ఆన్ డెలివరీ కస్టమర్లకు కీలక సూచన చేశారు. డెలివరీ ఏజెంట్లు వచ్చినప్పుడు తలుపు తెరవడానికి సమయం వృధా చేయవద్దని, గిగ్ వర్కర్లకు సమయమే డబ్బు అని గుర్తుచేశారు. గతంలో తాము కూడా బీబీఏ చదువుతూ ఇలాగే పార్ట్-టైమ్ రైడ్‌లు నడిపి రోజుకు రూ. 1,500 వరకు సంపాదించామని మరికొందరు తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. డిస్క్లైమర్ ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# లుసానె డైమండ్ లీగ్ నీరజ్ చోప్రాకు రెండో స్థానం త్రుటిలో చేజారిన స్వర్ణం

**లుసానె డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రాకు రజతం. సీజన్‌లో అత్యుత్తమంగా 88.05 మీటర్లు విసిరిన నీరజ్ . 88.14 మీటర్ల త్రోతో స్వర్ణం గెల్చుకున్న శ్రీలంక అథ్లెట్ పతిరగే .ఈ సీజన్‌లో నీరజ్‌పై పతిరగేకు ఇది మూడో విజయం .డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు మరింత చేరువైన భారత స్టార్**




భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా లుసానె డైమండ్ లీగ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈ సీజన్‌లో తన అత్యుత్తమ త్రో నమోదు చేసినప్పటికీ, కేవలం త్రుటిలో స్వర్ణ పతకాన్ని చేజార్చుకుని రజతంతో సరిపెట్టుకున్నాడు. నేడు జరిగిన ఈ పోటీలో శ్రీలంక అథ్లెట్ రుమేశ్ పతిరగే మరోసారి నీరజ్‌పై ఆధిపత్యం ప్రదర్శించి అగ్రస్థానంలో నిలిచాడు.పోటీ ఆరంభం నుంచే తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. నీరజ్ తన తొలి ప్రయత్నంలో 83.54 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో నిలిచాడు. అయితే, తన రెండో ప్రయత్నంలో ఏకంగా 88.05 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరి ఒక్కసారిగా అగ్రస్థానంలోకి దూసుకెళ్లాడు. ఇది ఈ 2026 సీజన్‌లో నీరజ్‌కు అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. దీంతో నీరజ్‌కు స్వర్ణం ఖాయమని అంతా భావించారు.కానీ, శ్రీలంక అథ్లెట్ పతిరగే అంత తేలిగ్గా వదల్లేదు. తన మూడో ప్రయత్నంలో 88.14 మీటర్ల దూరం విసిరి నీరజ్‌ను వెనక్కి నెట్టి తిరిగి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తర్వాత నీరజ్ తన తదుపరి ప్రయత్నంలో 83.72 మీటర్లు విసరగా, నాలుగో ప్రయత్నం ఫౌల్ అయింది. ఐదో ప్రయత్నాన్ని నీరజ్ వదిలేయగా, చివరి ఆరో ప్రయత్నంలో 82 మీటర్లు మాత్రమే విసరడంతో పతిరగే విజయం ఖాయమైంది. ఈ పోటీలో గ్రెనడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 86.69 మీటర్ల త్రోతో మూడో స్థానంలో నిలిచాడు.ఈ సీజన్‌లో నీరజ్ చోప్రాపై రుమేశ్ పతిరగే పైచేయి సాధించడం ఇది మూడోసారి. గతంలో కామన్వెల్త్ గేమ్స్‌లో కూడా పతిరగే 88.68 మీటర్ల త్రోతో స్వర్ణం గెలవగా, నీరజ్ రజతంతో సరిపెట్టుకున్నాడు. తాజా ప్రదర్శనతో నీరజ్ డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు అర్హత సాధించే అవకాశాలను మరింత మెరుగుపరుచుకున్నాడు. పాయింట్ల పట్టికలో టాప్-6లో నిలిచిన అథ్లెట్లు నేరుగా ఫైనల్స్‌కు అర్హత సాధిస్తారు.

# టీసీఎస్ నిఘా ఉద్యోగుల ల్యాప్‌టాప్‌లలో ఏం జరుగుతోంది కంపెనీ వివరణ!




భారత్‌లోని టాప్ ఐటీ కంపెనీ టీసీఎస్ తమ ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించే విధానాన్ని మెరుగుపరచాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా, కంపెనీలో పనిచేస్తున్న 6 లక్షల మంది ఉద్యోగుల ల్యాప్‌టాప్‌లలో 'డిజిటల్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ మానిటరింగ్ టూల్' అనే కొత్త సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ ప్రకటన టీసీఎస్ ఉద్యోగుల్లో తీవ్ర కలకలం రేపింది. ఇటీవలే మరో ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కార్పొరేషన్ కూడా, ఉద్యోగుల మౌస్, కీబోర్డ్ కదలికలను ఉపయోగించి వారి ఉత్పాదకతను కొలిచే కొత్త టూల్స్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇప్పుడు కాగ్నిజెంట్ బాటలోనే టీసీఎస్ కూడా ఉద్యోగులను పర్యవేక్షించాలని నిర్ణయించుకుంది. మరి టీసీఎస్ ఇన్‌స్టాల్ చేయబోయే ఈ టూల్ ద్వారా ఏయే విషయాలను ట్రాక్ చేయనుందనే దానిపై కొన్ని వివరాలు బయటకు వచ్చాయి. ఐటీకి టైమొచ్చిందా.. ఐటీ కంపెనీల్లో భారీగా పెట్టుబడి పెడుతున్న మ్యూచువల్ ఫండ్స్. టీసీఎస్ యాజమాన్యం తమ ఉద్యోగులకు ఇచ్చిన అన్ని ల్యాప్‌టాప్‌లలో ఈ కొత్త టూల్‌ను ఇన్‌స్టాల్ చేయనుంది. ఈ టూల్ ద్వారా ప్రతి ఉద్యోగి ఏయే అప్లికేషన్లు వాడుతున్నారు, వాటిని ఎంత సేపు ఉపయోగిస్తున్నారు వంటి సమాచారాన్ని సేకరించనున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పర్యవేక్షణ ద్వారా టీసీఎస్ యాజమాన్యం రెండు ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని చూస్తోంది. మొదటిది, డేటా దొంగతనం మరియు సమాచారం బయటకు లీక్ అవ్వకుండా నిరోధించడం. దీనివల్ల కంపెనీ భద్రతను భారీగా మెరుగుపరచవచ్చు. ఇక రెండోది, ఉద్యోగులకు ఇచ్చిన ల్యాప్‌టాప్‌లలో వారి కార్యకలాపాలను పర్యవేక్షించడంపై పూర్తి నియంత్రణ లభిస్తుంది. =వఔశీఎవఅవం టశీతీ ఎశీబ నిన్ను భవిష్యత్తులో కాపాడేది ఈ రెండు మాత్రమే.. త్వరగా మేలుకోవాలంటున్న రాబర్ట్ కియోసాకి.. ఇప్పటికే ఏఐ ఆటోమేషన్ కారణంగా తీవ్రమైన పనిభారం, ఉద్యోగ అభద్రతతో సతమతమవుతున్న భారత ఐటీ ఉద్యోగులకు ఇలాంటి నిఘా మరింత ఆందోళన, ఒత్తిడిని కలిగిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చాలా కాలంగా కంపెనీలు తమ ఉద్యోగుల పనితీరును రకరకాలుగా పర్యవేక్షిస్తూనే ఉన్నాయి. అయితే, ఈ విషయంలో ఉద్యోగులు, యాజమాన్యాల మధ్య పెద్ద కమ్యూనికేషన్ గ్యాప్ ఉంది. మరోవైపు, టీసీఎస్ ఈ టూల్‌ను ఉపయోగించడానికి అసలు కారణం వేరే ఉండొచ్చని సంస్థ సీఈఓ ప్రతీక్ జైన్ అభిప్రాయపడ్డారు. టీసీఎస్ ప్లాట్‌ఫామ్‌లో యూజర్ ఎక్స్‌పీరియన్స్ సరిగ్గా ఉందో లేదో నిర్ధారించుకోవడానికే దీన్ని వాడుతుండవచ్చని ఆయన తెలిపారు. ఇటీవల టీసీఎస్, ్గ అనే సంస్థతో ఒక కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా 'వర్క్‌స్పేస్ ఎక్స్‌పీరియన్స్ స్టూడియో'ను ప్రారంభించడం గమనార్హం మీద డబ్బును మంచి నీళ్లలా ఖర్చు పెడుతున్న కంపెనీలు.. ఒక్కో ఉద్యోగిపై ఏకంగా రూ.7 లక్షల పైమాటే.. అయితే, మానిటరింగ్ టూల్ ద్వారా ఉద్యోగులపై నిఘా పెడుతున్నారంటూ వచ్చిన వార్తలను టీసీఎస్ పూర్తిగా ఖండించింది. ఈ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, అవన్నీ నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి అని టీసీఎస్ స్పష్టం చేసింది.

# సామాన్యుడికి నో ఎంట్రీ

**రాయదుర్గంలో ఎకరా భూమి రూ. 264 కోట్లు పైమాటే . నగరంలో అసలేం జరుగుతోంది**



తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించిన తాజా భూముల ఇ-వేలం రికార్డు ధరను నమోదు చేసి వ్యాపార వర్గాల్లో సరికొత్త సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన రాయదుర్గంలో ఉన్న 5.25 ఎకరాల ప్లాట్‌ను వేలం వేయగా ఏకంగా రూ. 1,386 కోట్ల ఆదాయం వచ్చినట్లు టీజీఐఐసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ల్యాండ్ డీల్‌లో ఎకరాకు లభించిన రూ. 264 కోట్లు అనేది రాష్ట్రంలోనే అతిపెద్ద చారిత్రాత్మక రికార్డుగా నిలిచింది.ఈ వేలంలో డెవలపర్లు పోటీపడి బిడ్లు వేయడంతో రిజర్వ్ ధరపై 50.9 శాతం ప్రీమియం లభించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ప్రారంభంలో టీజీఐఐసీ ఈ ప్లాట్‌కు ఎకరాకు రూ. 175 కోట్ల రిజర్వ్ ధరను నిర్ణయించగా, వేలం ప్రక్రియ ముగిసే సమయానికి అది ఎకరాకు రూ. 264 కోట్లకు చేరుకుంది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల విలువ ఏ స్థాయిలో నిరంతరం పెరుగుతోందో ఈ తాజా రికార్డు స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. భారీగా పెరిగిన బంగారం ధరలు. తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే. గతంలో కూడా ఈ ప్రాంతంలో భూములకు భారీ ధరలు పలికాయి. గత మే నెలలో టీజీఐఐసీ ఇక్కడే నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ. 237 కోట్లు లభించగా.. తాజా లావాదేవీ ఆ పాత రికార్డును ఎకరాకు రూ.27 కోట్లు అధిగమించడం గమనార్హం. అలాగే గత ఏడాది అక్టోబరులో రైదుర్గ్‌లోని 7.67 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయగా ఎకరాకు రూ. 177 కోట్ల చొప్పున రూ. 1,358 కోట్లు వచ్చాయి. వరుసగా జరుగుతున్న ఈ భూముల అమ్మకాలు హైదరాబాద్ అంతర్జాతీయ వ్యాపార జిల్లాలో భూమికి రియల్ ఎస్టేట్ డెవలపర్ల నుండి ఉన్న నిరంతర డిమాండ్‌ను ధృవీకరిస్తున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. ఈ ఏరియాలో ఇల్లు కొనేముందు జాగ్రత్త.

# టీమిండియా ఆఫ్ఘనిస్థాన్ టీ20 సిరీస్ తేదీలు మారే అవకాశం

**భారత్, ఆఫ్ఘనిస్థాన్ టీ20 సిరీస్ తేదీల్లో మార్పుల యత్నం . గణేశ్ చతుర్థిని దృష్టిలో ఉంచుకుని ఏసీబీ ప్రతిపాదన . వ్యూయర్‌షిప్, హాజరు పెంచడమే లక్ష్యంగా ప్రణాళిక . తుది నిర్ణయం ఆఫ్ఘన్ బోర్డుదేనన్న బీసీసీఐ**



భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ తేదీలను మార్చే విషయమై ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో చర్చలు జరుపుతోంది. గణేశ్ చతుర్థి పండుగను దృష్టిలో ఉంచుకుని, ప్రేక్షకుల హాజరుతో పాటు టెలివిజన్ వీక్షకుల సంఖ్యను పెంచుకునే వ్యూహంతో ఏసీబీ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది.వాస్తవానికి ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఏసీబీ ఇప్పుడు ఈ తేదీలను సెప్టెంబర్ 11, 13, 14గా మార్చాలని కోరుతోంది. ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ ఆతిథ్యం ఇస్తుండగా, వారికి సొంతగడ్డపై అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు మైదానాలు లేకపోవడంతో భారత్‌నే వేదికగా ఎంచుకుంది.“ఈ విషయంపై ఏసీబీ, బీసీసీఐతో చర్చిస్తోంది. సోమవారం నాటికి అధికారికంగా ఆమోదం లభించవచ్చు. సెప్టెంబర్ 14న ఒక మ్యాచ్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంది” అని సిరీస్ ప్రసార హక్కులు పొందిన ఐటీడబ్ల్యూ యూనివర్స్ సహ-వ్యవస్థాపకుడు భైరవ్ శాంత్ శుక్రవారం మీడియాకు తెలిపారు.మరోవైపు, ఈ మార్పుల గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అధికారి ఒకరు తెలిపారు. అయితే, షెడ్యూల్ మార్పుపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ఏసీబీదేనని బీసీసీఐ స్పష్టం చేసింది. “ఇది ఆఫ్ఘనిస్తాన్ నిర్ణయం, మాది కాదు. వారు తమ దేశంలో మైదానాలు లేనందున ఇక్కడ సిరీస్ నిర్వహిస్తున్నారు. కాబట్టి తుది నిర్ణయం ఏసీబీ నుంచే వస్తుంది,” అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.ఈ టీ20 సిరీస్‌తో ఇరు జట్ల మధ్య మల్టీ-ఫార్మాట్ సిరీస్ పూర్తికానుంది. గత జూన్‌లో జరిగిన వన్-ఆఫ్ టెస్ట్, మూడు వన్డేల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. రాబోయే టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుండగా, ఫ్యాన్‌కోడ్ స్ట్రీమింగ్ హక్కులను కలిగి ఉంది.

# మెగాస్టార్ బర్త్ డే.. ఐకాన్ స్టార్ స్పెషల్ విషెస్



మెగాస్టార్ చిరంజీవికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. చిరు పుట్టినరోజు సందర్భంగా బన్నీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. మన ఏకైక మెగాస్టార్ చిరుకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ఆయనకు మనకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారని.. మనలో ప్రతి ఒక్కరినీ ఆయన స్ఫూర్తితో ముందుకు నడిపించారని కొనియాడారు. అంతేకాకుండా చిరు ఫోటోను కూడా చేశారు. ఈ సందర్భంగా బన్నీ KKAVCF అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చారు. దీని అర్థం ఏంటంటే.. తెలుగులో కట్టె కాలే అంత వరకు చిరంజీవి ఫ్యానే అంటూ మరోసారి తన అభిమానం చాటుకున్నారు. ఇది చూసిన బన్నీ అభిమానులు సైతం మెగాస్టార్‌కు విషెస్ చెబుతున్నారు. కాగా.. చిరు బర్త్ డే సందర్భంగా బాబీతో చేస్తోన్న మూవీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి కాకా అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ కోసం అదిరిపోయే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌తో మెగాస్టార్ అభిమానులు పండుగు చేసుకుంటున్నారు.

## ‘డీసీ’ సినిమా కోసం లోకేష్ కనగరాజ్ కష్టాలు.. గాయం అయినా తగ్గేదేలే!




దర్శకుడిగా కోలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న లోకేష్ కనగరాజ్ కేవలం మేకింగ్‌లోనే కాకుండా నటనలోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఆయన ‘ఐజ’ చిత్రంలో ఒక విలక్షణమైన మరియు పవర్‌ఫుల్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించడమే కాకుండా ఘన విజయాన్ని అందుకున్నారు. అయితే తెరపై కనిపించిన ఆ కొన్ని నిమిషాల అద్భుతమైన నటన వెనుక ఆయన పడిన కష్టం, ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించిన విషయాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాలోని పాత్ర డిమాండ్ మేరకు లోకేష్ కనగరాజ్ తన శరీరాన్ని పూర్తిగా మార్చుకోవాల్సి వచ్చింది. దీనికోసం ఆయన కఠినమైన డైట్ పాటిస్తూ, ముఖ్యంగా లోయర్ బాడీ వర్కవుట్స్ చేస్తూ శారీరకంగా విపరీతంగా శ్రమించారు. ఇందుకు సంబంధించిన ఒక మేకింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆయన పడిన కష్టాన్ని చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒక యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నప్పుడు ఊహించని ప్రమాదం జరిగింది. తీవ్రమైన స్టంట్స్ చేసే క్రమంలో ఆయనకు ‘షోల్డర్ డిస్లోకేషన్’ అయ్యింది. ఈ తీవ్రమైన గాయం వల్ల ఆయన చాలా నొప్పితో ఇబ్బంది పడ్డారు. సాధారణంగా అయితే ఎవరైనా షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకునేవారు, కానీ లోకేష్ కనగరాజ్ మాత్రం సినిమా పట్ల, తన పాత్ర పట్ల ఉన్న అంకితభావంతో నొప్పిని సైతం లెక్కచేయకుండా షూటింగ్‌ను పూర్తి చేశారు. దర్శకుడిగా బిజీగా ఉంటూనే, మరోవైపు నటుడిగా ఇంతటి శారీరక శ్రమకోర్చి, గాయాలపాలైనా వెనకడుగు వేయకుండా ఆయన చూపించిన డెడికేషన్ చూసి సినీ ప్రముఖులు, తోటి నటీనటులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటుడిగా సక్సెస్ కావడానికి ఆయన ఎంత కష్టపడ్డారో ఈ ఘటనే నిదర్శనమని అభిమానులు కొనియాడుతున్నారు.

# అల్లు అర్జున్ ‘రాకా’లో ఊహించని ప్రపంచం.. సెట్స్‌కు వెళ్లి షాకైన మంచు లక్ష్మీ!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘రాకా’ పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మీ చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మీ ‘రాకా’ షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మీ పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో ‘రాకా’ సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. ‘రాకా’ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మీ చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో ప్రేక్షకులను ఆకట్టుకున్న అట్లీ.. ఈసారి సైన్స్ ఫిక్షన్ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. కథతో పాటు విజువల్ ఎక్స్‌పీరియన్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు చూడని విధంగా చూపించేందుకు అట్లీ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. బన్నీ విభిన్న గెటప్స్‌లో కనిపించనున్నాడనే వార్తలు ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచాయి. యాక్షన్, ఎమోషన్, సైన్స్ ఫిక్షన్ అంశాలను కలిపి ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో ‘పుష్ప’ సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ‘రాకా’పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి.

# మెగా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. విశ్వంభర అప్‌డేట్ ఇదే



చిరంజీవి హీరోగా వస్తోన్న సోషియో ఫ్యాంటసీ యాక్షన్ మూవీ ‘విశ్వంభర’. ఈ మూవీకి బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ చిత్రం.. ఇప్పటి వరకు విడుదల కాలేదు. వీఎఫ్ఎక్స్‌పై ఎక్కువ సమయం కేటాయించడంతో విడుదల విషయంలో ఆలస్యమైంది. జూలైలోనైనా థియేటర్లకు వస్తుందనుకుంటే అదీ కూడా జరగలేదు. ఆ తర్వాత ఈ మూవీకి సంబంధించిన ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇక ఫ్యాన్స్ కూడా విశ్వంభర చిత్రాన్ని మరిచిపోయేలా ఉన్నారు. కానీ తాజాగా మెగా అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. ఇవాళ మెగాస్టార్ బర్త్ డే కావడంతో ఎట్టకేలకు గుడ్ న్యూస్ చెప్పారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర మూవీ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ఒరిజినల్ సౌండ్ ట్రాక్ ఆడియో విడుదల చేశారు. దాదాపు ఓ నిమిషం పాటు ఉన్న ఈ ఆడియో మెగా ఫ్యాన్స్‌కు ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో మెగాస్టార్ సరసన త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# ‘ఇరుముడి’కి అదిరిపోయే ఓపెనింగ్.. తొలిరోజు కలెక్షన్లు ఇవే



రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘ఇరుముడి’. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద జోరు చూపిస్తోంది. విడుదలైన తొలిరోజుకే భారీ వసూళ్లు రాబట్టింది. ఇండియాలో రూ. 14.80 కోట్లు నెట్ కలెక్షన్లు సాధించినట్లు సాక్‌నిల్క్ నివేదిక అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 24.20 కోట్లు గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పేర్కొంది.

**ఏపీ తెలంగాణ నుంచే రూ. 15 కోట్లు**

తొలిరోజు ‘ఇరుముడి’ వసూళ్లలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి రూ. 15కోట్లు గ్రాస్ వచ్చినట్లు అంచనా. కర్ణాటక నంచి 1.5 కోట్లు, తమిళనాడు నుంచి రూ. 34 లక్షలు, మిగతా ప్రాంతాల నుంచి 36 లక్షలు వసూళయ్యాయి. దీంతో ఇండియాలో మొత్తం గ్రాస్ రూ. 17.20 కోట్లకు చేరింది. ఓవర్సీస్‌లో రూ. 7 కోట్ల గ్రాస్ రావడంతో ప్రపంచ వ్యాప్తంగా కలెక్షన్లు రూ. 24.20 కోట్లకు చేరాయి.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314